
8

# గోడ కూలి ఇద్దరి మృతి

- పాత ఇంటిని కూల్చివేస్తుండగా ప్రమాదం..
- ఒక్కసారిగా గోడ కూలడంతో తీవ్రగాయాలై ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి


# ప్రభాత సమాచారం

https: epaper.
prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

శనివారం | 19 జూలై 2025 | 13 పేజీలు




వివరాలు 13లో

# అవినీతి జలగలు

- ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో దూకుడు పెంచిన ఏసీబీ
- అవినీతి అధికారులే టార్గెట్
- జిల్లాలో రెచ్చిపోతున్న అవినీతి జలగలు
- అవినీతి అధికారుల్లో గుబులు
- రెండు చోట్ల రెడ్ హ్యాండెడ్‌గ బుక్కైన ఇద్దరు అధికారులు
- ఒకే రోజు ఇద్దరు అధికారుల పట్టివేత
- అవినీతిపై ఏసీబీ అధికారుల ఉక్కుపాదం

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఏసీబీ దాడులు కలకలం రేపుతున్నాయి. చిరుద్యోగులే కాదు పెద్దస్థాయిలో ఉన్న అధికారులను సైతం వదలనంటోంది ఏసీబీ. ఉన్నతాధికారి అయినా... సామాన్య ఉద్యోగి అయినా అవినీతికి పాల్పడితే అంతే సంగతులంటూ చేతల్లో చూపిస్తోంది. అవినీతి అధికారుల విషయంలో ఏసీబీ దూకుడుతో సరికొత్త గుబులు స్టార్ట్ అయింది. నెల రోజుల వ్యవధిలో ఇద్దరిని ట్రాప్ చేసిన ఏసీబీ అధికారులు వల పన్ని ఇద్దరిని పట్టుకోవడం సంచలనానికి దారితీసింది. వరుస ఘటనలతో జిల్లా అధికారుల్లో కలవరం మొదలైంది. ఇటీవల కాలంలో ఏసీబీ అధికారులు అవినీతికి పాల్పడుతున్న వారిని పట్టుకునే విషయంలో దూకుడు పెంచినట్టుగా స్పష్టం అవుతోంది. రెడ్ హ్యాండెడ్‌గా దొరికితే క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు మధ్యవర్తుల ద్వారా లంచం తీసుకుంటున్న ఘటనలు కూడా వదిలిపెట్టడం లేదు. మధ్యవర్తిత్వం చేసిన వారికి బాధితులకు ఎలాంటి సంబంధాలు లేకపోవడంతో పాటు అవినీతికి పాల్పడే అధికార యంత్రాంగం ఎంచుకున్న సరికొత్త మార్గాన్ని కూడా ట్రేస్ చేస్తున్నారు. మధ్యవర్తులుగా వ్యవహరిస్తున్న వారు కూడా ఏసీబీ కేసుల్లో ఇరుక్కోక తప్పడం లేదు. తాజాగా శుక్రవారం వల పన్ని ఇద్దరిని పట్టుకోవడం సంచలనానికి దారితీసింది. బెల్లంపల్లి అసిస్టెంట్ లేబర్ కమిషనర్ సుకన్య, కాగజ్‌నగర్ ఇన్చార్జి లేబర్ అధికారి రామ్మోహన్ రావు శుక్రవారం ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. వరుస దాడుల్లో నలుగురు ప్రభుత్వ అధికారులు ఏసీబీకి చిక్కడం చర్చనీయాంశమైంది.

విద్యార్థినిలకు రక్షణగా

# ఆపరేషన్ జ్వాల

- జ్వాలతో ఇక బాలికలు ఆకతాయిల ఆట కట్టించాలి..
- జ్వాలతో విద్యార్థినిలలో ఆత్మవిశ్వాసం పెంపుదల
- విడతల వారీగా జిల్లాలోని అన్ని పాఠశాలల్లో శిక్షణ
- ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

2




విద్యార్థినిలకు స్వీయ రక్షణ ఎంతగానో ముఖ్యమైనదని ఆపద సమయంలో ఆదుకునేలా జిల్లా పోలీస్ యంత్రాంగం ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని, దానికి మొదలే స్వీయ రక్షణ ముఖ్యంగా ఉండాలనే ఉద్దేశంతో జిల్లాలోని అన్ని పాఠశాలల మహిళా విద్యార్థినిలకు ప్రత్యేకంగా జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ఆపరేషన్ జ్వాలా పేరుతో కరాటే శిక్షణ తరగతులను ప్రారంభిస్తున్నట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు.

## ఓసీసీ 'గుర్తింపు' ఎన్నికలపై నిరాశ

విద్యార్థుల సంక్షేమానికి

# ప్రత్యేక చర్యలు



సంక్షేమ వసతి గృహాల విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. వసతి గృహంలో కలెక్టర్ నిద్ర కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులతో కలిసి నిద్రించారు.


3

# బాసరలో మాస్టర్ ప్లాన్ అమలు

- బాసర సరస్వతీ అమ్మవారిని దర్శించుకున్న మంత్రి శ్రీధర్ బాబు
- త్వరలోనే పరిశీలన
- బాసర ఆలయ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం..
- బాసర మాస్టర్ ప్లాన్ అమలుపై ముఖ్యమంత్రితో చర్చిస్తాం

రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు శుక్రవారం బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. మంత్రికి ఆలయ అర్చకులు, అధికారులు వేద మంత్రోచ్చారణల నడుమ పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వం అన్ని ఆలయాలను దశలవారీగా అభివృద్ధి చేస్తోందని, బాసర ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మాస్టర్ ప్లాన్ అమలుపై సీఎంతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

# డ్రగ్స్ కలకలం

## జిమ్‌లో డ్రగ్స్, స్టెరాయిడ్స్

7

- ఆదిలాబాద్ జిమ్‌లో డ్రగ్స్ స్టెరాయిడ్స్ కలకలం..
- 20 ఎంఎల్ డ్రగ్, 36 స్టెరాయిడ్స్ టాబ్లెట్స్, మూడు డ్రగ్ ఇంజక్షన్లు స్వాధీనం
- లయన్ ఫిట్నెస్ జిమ్ సీజ్ చేసిన పోలీసులు
- మున్సిపాలిటీ ట్రేడ్ లైసెన్స్ రద్దు
- వివరాలు వెల్లడించిన ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి

ఆదిలాబాద్‌లోని ఓ జిమ్‌లో డ్రగ్స్ లభ్యం కావడం కలకలం రేపింది. ఆదిలాబాద్ పట్టణంలోని వినాయక చౌక్ వద్ద గల లయన్ జిమ్‌లో డ్రగ్స్ తీసుకుంటున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు, రెవెన్యూ అధికారులు శుక్రవారం దాడులు చేశారు. ఈ సందర్భంగా జిమ్‌లో స్టెరాయిడ్స్ మాత్రలు, ఇంజెక్షన్లు స్వాధీనం చేసుకున్నారు. జిమ్ నిర్వాహకుడు షేక్ ఆదిల్ చట్ట వ్యతిరేకంగా డ్రగ్స్‌ను తీసుకుంటూ.. స్టెరాయిడ్స్‌ను జిమ్‌కు వచ్చే వారికి అందజేస్తున్నట్లు ఆదిలాబాద్ డీఎస్పీ జీవన్ రెడ్డి తెలిపారు. కాగా ఈ దాడుల్లో 20 ఎంఎల్ ఏఎంపి ఇంజక్షన్ బాటిల్, 3 ఇంజక్షన్లు, 36 స్టెరాయిడ్స్ టాబ్లెట్లు, సర్జరీకి వాడే డ్రగ్ 3 ఇంజక్షన్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ మేరకు నిందితుడిపై కేసు నమోదు చేసి, జిమ్‌ను సీజ్ చేయడం జరిగిందని తెలిపారు.



Drug Bust In Adilabad Gym Centre By Police

# విద్యార్థినిలకు రక్షణగా నిలవనున్న ఆపరేషన్ జ్వాల

- జ్వాలతో విద్యార్థినిలలో ఆత్మవిశ్వాసం పెంపుదల
- జిల్లాలోని అన్ని పాఠశాలల్లో విడుదలవారీగా శిక్షణ
- జిల్లాలో మొదటిసారిగా పోలీసుల ఆధ్వర్యంలో నూతన కార్యక్రమానికి శ్రీకారం..
- ప్రారంభించిన ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్








**ఆదిలాబాద్, జూలై 19 (ప్రభాత సమాచారం)**
విద్యార్థినిలకు స్వీయ రక్షణ ఎంతగానో ముఖ్యమైనదని ఆపద సమయంలో ఆదుకునేలా జిల్లా పోలీస్ యంత్రాంగం ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని దానికి మొదలే స్వీయ రక్షణ ముఖ్యంగా ఉండాలనే ఉద్దేశంతో జిల్లాలోని అన్ని పాఠశాలల మహిళా విద్యార్థినిలకు ప్రత్యేకంగా జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ఆపరేషన్ జ్వాలా పేరుతో కరాటే శిక్షణ తరగతులన ప్రారంభిస్తున్నట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని మహాత్మ జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ బాలికల కళాశాల, పాఠశాలలో జిల్లాలో మొట్టమొదటిసారిగా జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆపరేషన్ జ్వాల పేరుతో శిక్షణ తరగతులకు శ్రీకారం చుట్టారు. కరాటే శిక్షణ తరగతులను ప్రత్యేకంగా జిల్లా వ్యాప్తంగా పోలీసులు, పలు ప్రభుత్వ, ప్రైవేటు కరాటే అధ్యాపకుల సహకారంతో శిక్షణను అందించనున్నట్లు తెలిపారు. ప్రతిరోజు సాయంత్రం సమయంలో ఒక గంట సమయం మహిళా విద్యార్థులకు ప్రత్యేకంగా శిక్షణా తరగతులు ఉండనున్నట్లు, దీనికి సహకరించిన జిల్లా విద్యాశాఖ బృందానికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఆపద సమయంలో ఆదుకునేందుకే జ్వాల జ్వాలా ముఖ్య ఉద్దేశం విద్యార్థులలో చిన్నతనం నుండి ఆత్మస్థైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే దిశగా జిల్లా పోలీస్ యంత్రాంగం తమ వంతు ప్రయత్నాన్ని మొదలుపెట్టిందని, దీని ద్వారా మహిళా విద్యార్థుల్లో చిన్నారులలో ఆపద సమయంలో స్వీయ రక్షణతో తమను తాము కాపాడుకునే ధైర్యాన్ని కలిగి ఉంటారని తెలిపారు. మహిళలు విద్యార్థులు ఎలాంటి ఆపద సమయంలోనైనా ఇలాంటి శిక్షణ కార్యక్రమాల వల్ల నేర్చుకున్న పద్ధతులను ఉపయోగించి తమను తాము కాపాడుకోగలుగుతారని, విద్యార్థుల ధైర్య సాహసాలు పెంపొందించబడతాయని, ఆపద సమయంలో జిల్లా పోలీసు యంత్రాంగాన్ని సంప్రదించే అంత శక్తి లభిస్తుందని, మహిళలకు ఎల్లవేళలా అందుబాటులో జిల్లా షీటీం బృందాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఎలాంటి ఆపద సమయంలోనైనా డయల్ 100 లేదా ఆదిలాబాద్ షీ టీం బృందాన్ని సంప్రదించాలన్నారు. మహిళల పట్ల జరుగు నేరాలను తగ్గించడానికి జిల్లాలో వినూత్నంగా ఇలాంటి కార్యక్రమాలను ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని మహిళల్లో విద్యార్థినిలల్లో చైతన్యం తీసుకొని వచ్చి అన్ని రంగాల్లో ముందుండాలని సదుద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. శిక్షణ ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని నేర్చుకోవాలని సూచించారు. ఈ పాఠశాలలో దాదాపు 500 మంది విద్యార్థులు ఆపరేషన్ జ్వాల ద్వారా శిక్షణ ను తీసుకోనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉట్నూర్ ఏఎస్పి కాజల్ సింగ్, జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, పట్టణ సీఐలు, కరాటే శిక్షణను అందించే అధ్యాపకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య

## సకల సదుపాయాలతో విద్యార్థులకు నాణ్యమైన విద్య
## మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**తాండూర్, జూలై 19 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వ పాఠశాలలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని తాండూర్ మండల కేంద్రంలోని కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయంను మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ తో కలిసి సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, తాగు నీరు, వంటశాల, భోజనశాల, వసతి గృహంలో వసతులు, పడకలు, మూత్రశాలలు, గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు సకల సౌకర్యాలను కల్పించడం జరిగిందని తెలిపారు. ప్రతి పాఠశాలలో తాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహారీగోడ, వంటశాల ఇతర అన్ని మౌళిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పౌష్టికాహారాన్ని అందించాలని, ఆహారం తయారీ సమయంలో నిబంధనలు పాటించాలని, తాజాకూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని, శుద్ధమైన త్రాగునీటిని అందించాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వర్షాకాలం కావడంతో పాఠశాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని తెలిపారు. అనంతరం పాఠశాల భవనంపై నిర్మిస్తున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించి త్వరిగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రాథమిక పాఠశాల పరిశీలన

**లక్షెట్టిపేట, జూలై 19 (ప్రభాత సమాచారం)**
లక్షెట్టిపేట మండలంలో జెండా వెంకటపూర్ స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని ప్రాథమిక పాఠశాల గంపలపెల్లిలోని జెండా వెంకటాపూర్ స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు జి.యశోదర సందర్శించడం జరిగింది. ఈ సందర్శించడంలో భాగంగా ఈ విద్యా సంవత్సరం పాఠశాలలో అమలవుతున్న అన్ని విద్య కార్యక్రమంలు పరిశీలించడం జరిగింది.ఎఫ్ ఎల్ ఎన్ పర్యేక్షణలో భాగంగా ఉపాధ్యాయుల తరగతి గది బోధనను పరిశీలించి విద్యార్థుల ప్రగతిని పరీక్షించడం జరిగింది. పాఠశాలలో ఎండిఎం పిటిఎం టీచర్స్ హాజర్ రిజిస్టర్ లాంటివి పలు రికార్డులను పరిశీలించి ఉపాధ్యాయులకు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఆర్పి ప్రణీత్ కుమార్,స్కూల్ హెడ్మాస్టర్ జ్యోతి, ఉపాధ్యాయురాలు మంజుల పాల్గొన్నారు.

## బోనమెత్తిన చిన్నారులు

**ఖానాపూర్, జూలై 19 (ప్రభాత సమాచారం)**
ఖానాపూర్ పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ హై స్కూల్లో బోనాల పండుగను ఘనంగా నిర్వహించినారు. సంప్రదాయ వేషధారణలో విద్యార్థినిలు బోనాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పడాల ప్రభాకర్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## నేడు కళాశాలలో ఫుడ్ ఫెస్టివల్

**ఖానాపూర్, జూలై 19 (ప్రభాత సమాచారం)**
ఖానాపూర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ ఒక ప్రకటనలో తెలిపినారు. విద్యార్థిని విద్యార్థులలో వంటల తయారీ నైపుణ్యాన్ని పెంపొందించడానికి ఈ కార్యక్రమం దోహాద పడుతుందన్నారు. పట్టణ ప్రజలు, విద్యార్థి విద్యార్థుల తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొని, విద్యార్థులు తయారుచేసిన వంటలను రుచి చూడాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. రుచికరమైన ఆహార పదార్థాలను ప్రదర్శించిన విద్యార్థులకు న్యాయనిర్ణేతల నిర్ణయం మేరకు బహుమతులు ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు.

## దిందా వాగుపై హైలెవెల్ వంతెన
# నిర్మాణానికి అటవీ అనుమతులు
## ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు



**చింతలమానేపల్లి, జూలై 19 (ప్రభాత సమాచారం)**
చింతలమానేపల్లి మండలంలోని దిందా వాగు రోడ్ డ్యాం పరిసర ప్రాంతాలను పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి సందర్శించిన ఎమ్మెల్యే హరీష్ బాబు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దిందా వాగుపై హై లెవెల్ వంతెన నిర్మాణం కోసం అటవీ అనుమతులు వచ్చాయని, వాతావరణం అనుకూలించగానే పనులు మొదలుపెట్టి త్వరగా పూర్తి చేస్తామని తెలిపారు. అనంతరం గ్రామపంచాయతీ భవనంలో గ్రామస్తులతో సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఏఈ జీవన్, భాజపా జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం, జిల్లా కార్యదర్శి రాజేందర్ గౌడ్, మండల అధ్యక్షులు డోకే రాము, కుంచాల విజయ్, మాజీ జడ్పీటీసీ ఎల్మెలే మల్లయ్య, మాజీ సర్పంచ్ నానయ్య, మాజీ ఎంపీటీసీలు రంగన్న, సుధాకర్, తుకారాం, బక్కుబాయి, అంకులు భాజపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గూడెం జడ్పీహెచ్ఎస్పాఠశాలను అప్గ్రేడ్ చేస్తాం

**చింతలమానేపల్లి, జూలై 19 (ప్రభాత సమాచారం)**
చింతలమానేపల్లి మండలంలోని మారుమూల ప్రాంతమైన గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పరిశీలించడానికి శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు విచ్చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తుల వినతి మేరకు 8వ తరగతి వరకు ఉన్న ఈ పాఠశాలను పదవ తరగతి వరకు అప్గ్రేడ్ చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. దాదాపు 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న చింతలమానేపల్లికి వెళ్ళి 9వ మరియు 10వ తరగతి చదవడం విద్యార్థులకు ఇబ్బందిగా మారిందని, అందుకే ఈ పాఠశాలను అప్గ్రేడ్ చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఎమ్మెల్యే మొక్కలను నాటారు.







# బాసర సరస్వతీ అమ్మవారిని దర్శించుకున్న మంత్రి శ్రీధర్ బాబు

- ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని ఆలయాలను దశలవారీగా అభివృద్ధి చేస్తోంది
- బాసర ఆలయ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం
- మాస్టర్ ప్లాన్ అమలుపై ముఖ్యమంత్రితో చర్చిస్తాం
- ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు







**ముథోల్, జూలై 19 (ప్రభాత సమాచారం)**
రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు శుక్రవారం ఉదయం బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవస్థానాన్ని సందర్శించారు. కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారి సన్నిధికి వచ్చిన మంత్రికి ఆలయ అర్చకులు, అధికారులు వేద మంత్రోచ్చారణల నడుమ పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనానంతరం అర్చకులు మంత్రికి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అలాగే మహంకాళి, దత్తాత్రేయ స్వామిని మంత్రి దర్శించుకున్నారు. అనంతరం వసతి గృహంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మంత్రికి నిర్మల్ పెయింటింగ్స్ చిత్రపటం బహుకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వం అన్ని ఆలయాలను దశలవారీగా అభివృద్ధి చేస్తోందని, బాసర నూతన ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. మాస్టర్ ప్లాన్ అమలుపై ముఖ్యమంత్రి, దేవాదాయ శాఖ మంత్రితో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అంతకుముందు ఐఐఐటి వసతి గృహంలో మంత్రి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీవో కోమల్ రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు ప్రవీణ్ పాఠక్, ఈవో సుదర్శన్ రెడ్డి, దేవాదాయ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## క్రీడలతో మానసికోల్లాసం

### వాలీబాల్ పోటీలను ప్రారంభించిన ఏఎస్పీ చిత్తరంజన్

**ఆసిఫాబాద్, జూలై 19 (ప్రభాత సమాచారం)**
కొమురం భీమ్ జిల్లా ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఆదేశాల మేరకు, మాదకద్రవ్యాల వ్యసన నివారణపై అవగాహన కల్పించేందుకు రెబ్బెన మండలం, గోలేటి సింగరేణి పాఠశాల మైదానంలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని ఆసిఫాబాద్ ఏ.ఎస్.పి చిత్తరంజన్ ప్రారంభించారు. ఆయన రెబ్బెన మండల యువత మరియు క్రీడాకారులకు గంజాయి, డ్రగ్స్ వాడక దుష్ప్రభావాలు, న్యాయపరమైన ఫలితాలు ఎన్‌డిపిఎస్ చట్టంలోని సెక్షన్లు) గురించి స్పష్టంగా వివరించారు. యువత ఆరోగ్యకరమైన జీవనశైలి అవలంభించాలని పిలుపునిచ్చారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, క్రీడల ద్వారా మానసిక శారీరక అభివృద్ధి ఉంటుందని సూచించారు. క్రీడల వల్ల ఏకత్వం, క్రీడా స్ఫూర్తి, సానుకూల దృక్పథం ఏర్పడుతుందని అన్నారు. ఈ టోర్నమెంట్ నందు మొత్తం 16 టీమ్స్ పాల్గొన్నాయి. ఈ కార్యక్రమంలో రెబ్బెన సీఐ బుద్దే స్వామి, ఎస్ఐ డి.చంద్రశేఖర్ పాల్గొన్నారు. పోలీసులు ఇటువంటి కార్యక్రమాల ద్వారా మాదకద్రవ్యాలపై అవగాహన పెంచేందుకు కృషి చేస్తున్నారు.

## కర్జెల్లి-గూడెం రహదారికి రూ.కోటిన్నరతో మరమ్మతులు

### ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు

**చింతలమానేపల్లి, జూలై 19 (ప్రభాత సమాచారం)**
చింతలమానేపల్లి మండలంలోని కర్జెల్లి – గూడెం రహదారిని ఆర్ అండ్ బి అధికారులతో కలిసి పరిశీలించిన సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్ అండ్ బి ఉన్నతాధికారులతో మాట్లాడి ఈ రహదారి మరమ్మత్తుల కోసం కోటిన్నర రూపాయలు మంజూరు చేయించడం జరిగిందని, టెండర్ల ప్రక్రియ ముగిసిందని, త్వరలోనే పూర్తిస్థాయి మరమ్మతులు నిర్వహిస్తామని తెలిపారు. ఫారెస్ట్ అధికారులను ఒప్పించి బిటి రోడ్డు వేయించడానికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే నూతన బి టీ రహదారులు కర్జెల్లి – గంగాపూర్, గిన్నెలేటి – రవీంద్రనగర్, కౌటాల – తుమ్మిడి హేట్టి మధ్య నిర్మించడానికి టెండర్ల ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని, త్వరలో పనులు మొదలు పెడతామని తెలిపారు.



ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి డీఈ లక్ష్మీనారాయణ, ఏఈ క్రాంతి, పి ఆర్ ఏఈ జీవన్, భాజపా జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం, జిల్లా కార్యదర్శి రాజేందర్ గౌడ్, కౌటాల మండల అధ్యక్షులు కుంచాల విజయ్, మాజీ జడ్పీటీసీ ఎల్ములే మల్లయ్య, మాజీ సర్పంచ్ చౌదరి నానయ్య, మాజీ ఎంపిటిసి చౌదరి రంగన్న, సుధాకర్, బక్కుబాయి, భాజపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాగ్దేవి పాఠశాలలో బోనాల పండుగ

**తానూర్, జూలై 19 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రంలోని వాగ్దేవి విద్యానికేతన్ పాఠశాలలో శుక్రవారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ బోనాల పండుగ తెలంగాణ రాష్ట్రంలో ఆషాడ మాసంలో జరుపుకునే ముఖ్యమైన పండుగ అన్నారు. ఈ పండుగను హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాల్లో, రాష్ట్రంలోని ప్రాంతాలలో పండుగను జరుపుకుంటారన్నారు. బోనాల పండుగ సందర్భంగా విద్యార్థులు ఇళ్లలో తయారుచేసిన నైవేద్యాన్ని తలపై



పెట్టుకుని ఊరేగింపుగా దేవాలయాలకు వెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా సాంప్రదాయ నృత్యాలు చేశారు. కార్యక్రమంలో నటుడు అరవింద్ రెడ్డి, కరెస్పాండెంట్ అవినాష్, ప్రిన్సిపల్ ఉషా కిరణ్మై, విద్యార్థులు పాల్గొన్నారు.



## కల్వాల్‌లో భారీ వాహనాలపై ఆంక్షలు ఎత్తివేస్తేనే ఈ ప్రాంతం అభివృద్ధి

**జన్నారం, జూలై 19 (ప్రభాత సమాచారం)**
కవ్వాల్ అభయారణ్యంలో భారీ వాహనాలపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేస్తేనే ఇక్కడి ప్రాంతం అభివృద్ధి చెందుతుందని, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి సులువ జనార్ధన్, రాష్ట్ర నాయకులు విజయ్ ధర్మ, సిటీమల భరత్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద గత మూడు రోజులుగా అటవీ అంశాలను ఎత్తివేయాలని రిలే నిరాహార దీక్ష చేస్తున్న సామాజిక ఉద్యమకారుడు భూమాచారి, బిజెపి ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షుడు బద్రి నాయక్‌కు మద్దతు పలికారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. కవ్వాల్ టైగర్ జోన్ ప్రాంతంలోని జన్నారం దస్తురాబాద్ కడెం, ఖానాపూర్, ఇంద్రవెల్లి ఉట్నూర్ మండలాలు అభివృద్ధికి నోచుకోవడం లేదన్నారు. ఈ మండలాలు అభివృద్ధి చెందాలంటే టైగర్ జోన్ పూర్తిగా ఎత్తివేయాలన్నారు. లేకుంటే కనీసం భారీ వాహనాలకైనా అనుమతి ఇవ్వాలన్నారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ నాయకులు అధికారం వచ్చాక ఆంక్షలు ఎత్తివేస్తామని ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవడంలో విఫలం చెందుతున్నారన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పటికీ అంశాలను ఎత్తివేయడంలో ఇక్కడి ప్రజాప్రతినిధులు విఫలం చెందుతున్నారు అన్నారు. ఈ ప్రాంతాల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని వెంటనే అటవీ అంశాలను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు అప్పటివరకు రిలే నిరాహార దీక్ష కొనసాగుతుందన్నారు ఈ దీక్షకు అన్ని కులమత, పార్టీల ప్రాంతీలకు అతీతంగా మద్దతు తెలుపాలని కోరుతున్నాం అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఫజల్ ఖాన్, రాగుల శంకర్, రవి ముదిరాజ్, దుమల ఎల్లయ్య, తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### మండల మైనార్టీ సంఘ నాయకుల మద్దతు

రిలే నిరాహార దీక్ష చేస్తున్న భూమాచారికి మండల మండల మైనార్టీ జామా మసీద్ సంఘ నాయకులు మద్దతు పలికారు. అధ్యక్షులు మహమ్మద్ హుస్సేన్ సర్దార్ ఖాన్ వసీం, బాబా ముజ్జు సోహెల్ జాకీర్ పాల్గొన్నారు.

## జూలై 23న ఆదిలాబాద్‌లో విద్యాసంస్థల బంద్

- బంద్‌ను జయప్రదం చేయండి
- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్నమొల్ల కిరణ్

**ఆదిలాబాద్, జూలై 19 (ప్రభాత సమాచారం)**
విద్యారంగ పరిరక్షణ కోసం బలోపేతం కోసం, కార్పొరేట్ విద్యా వ్యాపారానికి వ్యతిరేకంగా జూలై 23న రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బందును నిర్వహించనున్నట్లు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్నమొల్ల కిరణ్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని బాసెట్టి మాధవరావు విజ్ఞాన కేంద్రంలో వామపక్ష విద్యార్థి సంఘాల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ బందును చేపడుతున్నట్లు తెలిపారు. విద్యా వ్యాపారానికి కార్పొరేటీకరణకు కాషాయకరణను అనుమతించేలా తీసుకువచ్చిన జాతీయ నూతన విద్యా విధానాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఫీ రెగ్యులేషన్ కమిటీని ఏర్పాటు చేయాలని, ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలని అన్నారు. ఖాళీగా ఉన్న టీచర్ ఏం.ఈఓ, డీఈఓ లెక్చరర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా చెల్లించకుండా పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ లను వెంటనే విడుదల చేయాలని అన్నారు. పెండింగ్లో ఉన్న మెస్ కాస్మోటిక్ చార్జీలను బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ బడ్జెట్ ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ



విద్యాసంస్థల్లో మౌలిక సౌకర్యాలను కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి 30% నిధులను కేంద్ర ప్రభుత్వం 10% నిధులను బడ్జెట్లలో కేటాయించాలని ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలనే డిమాండ్ల సాధన కోసం చేపడుతున్న బంద్‌ను విద్యార్థులు, విద్యా సంస్థల యజమానులు జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కేశవ్, పిడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి గణేష్, మారుతి, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సక్కు, ప్రశాంత్ పాల్గొన్నారు.

# మహిళా సంఘాల ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదగాలి

## మహిళల సమగ్ర అభివృద్ధికి మహిళా సంఘాల ప్రాత ప్రధానమైనది - ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి

**నిర్మల్, జూలై 19 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో మహిళల సమగ్ర అభివృద్ధికి మహిళా సంఘాలు ప్రధానమైన వేదికగా మారాయని ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం పట్టణంలోని పెన్షనర్ల భవనంలో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అతిథులను మహిళా సంఘాల సభ్యులు పూల మొక్కలు అందిస్తూ ఆత్మీయంగా స్వాగతించారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అర్హులైన ప్రతి మహిళ మహిళా సంఘాల్లో చేరేలా అధికారులు ప్రోత్సహించాలన్నారు. మహిళా సంఘాల ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదగడానికి అవసరమైన మద్దతు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ, జిల్లాలో 12,043 మహిళా సంఘాలు పనిచేస్తున్నాయని, వీటిలో 1,39,361 మంది సభ్యులు ఉన్నారని చెప్పారు. నిర్మల్ నియోజకవర్గంలోని 7 మండలాల్లో 4,986 మహిళా సంఘాల ద్వారా 57,908 మంది సభ్యులు ఆర్థిక, సామాజిక అభివృద్ధి దిశగా ముందుకెళ్తున్నారని వివరించారు. 2025-26 ఆర్థిక



సంవత్సరంలో జిల్లాలో 816 సంఘాలకు రూ.74.40 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు మంజూరయ్యాయని తెలిపారు. నియోజకవర్గంలోని 282 సంఘాలకు రూ.27.86 కోట్ల రుణాలు ఇచ్చినట్లు చెప్పారు. అంతేగాక, గత సంవత్సరానికి సంబంధించి 29,676 మహిళా సంఘాలకు రూ.34.28 కోట్ల వడ్డీ లేని రుణాలు అందించినట్లు తెలిపారు. మహిళా శక్తి క్యాంటీన్లు, పెట్రోల్ బంకులు, అమ్మ ఆదర్శ పాఠశాలలు, ఐకెపి సెంటర్ల ద్వారా ధాన్యం కొనుగోలు, కుట్టు మిషన్ల ద్వారా యూనిఫామ్ తయారీ వంటి కార్యక్రమాల్లో మహిళా సంఘాలు చురుగ్గా పాల్గొంటున్నాయని తెలిపారు. మహిళా సంఘాల కోసం రెండు సోలార్ ప్లాంట్లకు మంజూరైన రూ.3కోట్ల నిధుల వివరాలు వెల్లడించారు. అనంతరం 24 మంది లబ్ధిదారులకు రూ.16.97 లక్షల విలువైన ప్రమాద బీమా చెక్కులను, మరో 10 లక్షల విలువైన చెక్కును శాసనసభ్యులు, అధికారుల చేతుల మీదుగా అందజేశారు. ఉత్తమ ప్రగతిని సాధించిన మహిళా సంఘాల సభ్యులకు శాలువాలతో సన్మానం చేశారు. మహిళా సభ్యులు తమ అభివృద్ధి పయనాన్ని పంచుకున్నారు. కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాజాత బృందాలు మహిళా సాధికారతపై ప్రదర్శనలు ఇచ్చాయి. ఈ కార్యక్రమంలో



సెర్ప్ డైరెక్టర్ కృష్ణకుమార్, ఇన్‌చార్జి డీఆర్డీఓ శ్రీనివాస్, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు గంగామణి, అధికారులు, సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

---

### ప్రతీ ఒక్కరు మొక్కలు

# నాటి సంరక్షించాలి

### ఎమ్మెల్యే పాల్వా హరీష్ బాబు

**చింతలమానేపల్లి, జూలై 19 (ప్రభాత సమాచారం)**

చింతలమానేపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం వన మహోత్సతవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరీష్ బాబు మాట్లాడుతూ సిర్పూర్ నియోజకవర్గంలోని పలు ప్రభుత్వ పాఠశాలలకు భారత్ డైనమిక్స్ లిమిటెడ్ వారి సహకారంతో 1000 డ్యూయల్ డెస్కులు పంపిణీ చేయడం జరిగిందని, మరో 1000 బెంచీలను కూడా పంపిణీ చేస్తామని తెలిపారు. విద్యార్థులు చదువుపై శ్రద్ధ పెట్టాలని ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు పాఠశాలలకు తీసిపోని విధంగా తయారు చేస్తామన్నారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఎంఈవో జయరాజ్, ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులతో కలిసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.



---

# గంజాయి, సైబర్ క్రైమ్‌పై అవగాహన



**లక్షెట్టిపేట, జూలై 19 (ప్రభాత సమాచారం)**

లక్షెట్టిపేట పట్టణంలో యువతకు పోలీసుల ఆధ్వర్యంలో గంజాయి, సైబర్ క్రైమ్స్‌పై అవగాహన కల్పించారు. లక్షట్టిపేట ఎస్.ఐ గోపతి సురేష్ మాట్లాడుతూ యువత మంచి క్రమశిక్షణ కలిగి ఉండాలని ఎట్టి పరిస్థితుల్లో గంజాయి సేవించకూడదన్నారు. ఒకసారి గంజాయికి అలవాటు పడితే జీవితంలో ఇక ముందుకు పోలేమన్న విషయం గుర్తుపెట్టుకోవాలన్నారు. అదే విధంగా సైబర్ క్రైమ్ పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎవరికి బ్యాంక్ లావాదేవీలు ఫోన్ లో చెప్పకూడదని ఫోన్‌లో చెప్పకూడదని, ఆన్ లైన్‌లోలోన్స్ తీసుకోకూడదని, ఆన్ లైన్ బెట్టింగ్స్ ఆడకూడదని ఆయన సూచించారు.

---

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు షీ టీం అవగాహన

**ఆసిఫాబాద్, జూలై 19 (ప్రభాత సమాచారం)**

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఆదేశాల మేరకు, సిర్పూర్ (టి) మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం కాగజ్‌నగర్ షీ టీమ్, పోలీస్ కళాబృందం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం సభ్యులు మాట్లాడుతూ విద్యార్థినులకు ఈవ్ టీజింగ్,సోషల్ మీడియా వేధింపులు, మహిళల అక్రమ రవాణా, బాల్యవివాహాలు, బాల కార్మికులు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, సైబర్ క్రైమ్స్, వంటి వాటిపై షీ టీం సభ్యులు స్వప్న,రజని,దినేష్‌లు వివరించారు. కళాబృందం వారు పాటలతో సైబర్ క్రైమ్ పైన నాటకాలతో వివరించారు. మహిళలు, విద్యార్థులు సామాజిక మాధ్యమాలైన ఫేస్బుక్, వాట్సప్, ఇన్స్టాగ్రామ్ వినియోగంలో జాగ్రత్తలు వహించాలని ఫోటోలు, వీడియోలు పోస్ట్ చేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించిన చర్యలు తీసుకోవాలని సూచించారు.





సిర్పూర్ (టి) ఏ.ఎస్.ఐ సంజీవ్ పాల్ డ్రగ్స్ పైన తగు జాగ్రత్తలు వివరించారు. ఎవరైనా మహిళలు విద్యార్థులు పిల్లలు వేధింపులకు గురి అయినట్లయితే, లేదా ఇతరఎవరైనా వేధింపులకు గురిఅయినట్లు తెలిస్తే, గమనిస్తే పోలీసుల సంప్రదించాలని, కాగజ్నగర్ షీ టీమ్ నెంబర్ 8712670565, లేదా డయల్ 100కు సమాచారం అందించాలని తెలిపారు. ప్రిన్సిపల్ శారద, పాఠశాల అధ్యాపకులు, షీ టీం సిబ్బంది స్వప్న, రజిని, దినేష్, సురేఖ, హాజీ, సిబ్బంది పాల్గొన్నారు.

---

# జీవో 49 రద్దు చేయాలి

### 21న ఏజెన్సీ బంద్‌కు సీపీ(ఎం) మద్దతు

### సీపీ(ఎం) జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్

**ఆదిలాబాద్, జూలై 19 (ప్రభాత సమాచారం)**



ఆదివాసులకు ఉరితాడుగా మారిన జీవో 49ని రద్దుచేయాలని కోరుతూ ఈ నెల 21న ఆదివాసీ సంఘాలు తలపెట్టిన ఏజెన్సీ బంద్ కు సీపీ(ఎం) జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని సీపీ(ఎం) జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం కనుసైగతో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 49 వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కొమురం భీమ్ కన్జర్ వేషన్ కారిడార్ పేరిట ఆసిఫాబాద్ జిల్లాలో 339 గ్రామాల ఆదివాసీ ప్రజలు తమ ఊరికి, భూములకు దూరం అయ్యేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పన్నాగం పన్నాయని పేర్కొన్నారు. రాజ్యాంగంలో 5వ షెడ్యూల్ 1/70 పీసా చట్టాలను ఉల్లంగిస్తూ ఈ జీవోను ఇచ్చారని అన్నారు. ఆదివాసులను తరిమి వేశాక తదనంతరం అడవిని, అడవిలోని ఖనిజ, సహజ వనరులను అదానీ, అంబానీ లాంటి బడా కార్పొరేట్ సంస్థలకు అప్పగించే కుట్రలో భాగమే టైగర్ కారిడార్ అని అన్నారు. అడవినే నమ్ముకొని బ్రతుకుతున్న ఆదివాసుల పట్ల ఇంతటి కఠిన నిర్ణయం సహించరానిదని, ఆదివాసుల మనుగడ కోసం జరుగుతున్న జిల్లా బంద్ లో ఆదివాసులకు మద్దతుగా పార్టీ శ్రేణులు జిల్లా ప్రజలు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిస్తున్నట్లు పేర్కొన్నారు.

---

# మందమర్రి పట్టణంలో తాళం వేసిన ఇంట్లో చోరీ

### బంగారు ఆభరణాల అపహరణ

**మందమర్రి, జూలై 19 (ప్రభాత సమాచారం)**

మందమర్రి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని బురదగగూడెంలో తాళం వేసిన సింగరేణి ఉద్యోగి ఇంట్లోకి గుర్తు తెలియని దొంగలు చొరబడి, ఆరు తులాల బంగారు ఆభరణాలు అపహరించిన ఘటన శుక్రవారం వెలుగు చూసింది. పట్టణ అదనపు ఎస్ఐ నూనె శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం... బురదగూడెంకు చెందిన సింగరేణి ఉద్యోగి దుర్గం రాజ్ కుమార్ తన కుటుంబ సభ్యులతో కలిసి వ్యక్తిగత పనుల నిమిత్తం ఈ నెల 16న ఇంటికి తాళం వేసి, బంధువుల ఊరికి వెళ్లారు. తిరిగి శుక్రవారం ఇంటికి వచ్చి చూడగా, ఇంటి తాళం పగలగొట్టి ఉంది. ఇంట్లోకి వెళ్లి పరిశీలించగా, బీరువా తెరిచి ఉండి, అందులో దాచిన ఆరు తులాల బంగారు ఆభరణాలు కనిపించలేదు. ఈ మేరకు దుర్గం రాజ్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నమని తెలిపారు. సంఘటన స్థలాన్ని మందమర్రి సీఐ కే శశిధర్ రెడ్డి పరిశీలించారు. నేరస్తులను





గుర్తించే ప్రక్రియను వేగవంతం చేసినందుకు సంఘటన స్థలాలలో క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ సహాయంతో ఆధారాలు సేకరించారు. ఈ సందర్భంగా సిఐ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ, నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశామని, అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని, అతి త్వరలోనే దొంగలను పట్టుకుంటామని తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పండుగలు, శుభకార్యాల సీజన్ కావడంతో ప్రజలు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. దొంగతనాల నివారణకు పోలీసుల సూచనలు పాటించాలని కోరారు.

---

# బాధిత కుటుంబాలకు పరామర్శ

**బోథ్, జూలై 19 (ప్రభాత సమాచారం)**

బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆడే గజేందర్ శుక్రవారం నేరడిగొండ మండలంలోని పలు గ్రామాల్లో బాధిత కుటుంబాలను పరామర్శించారు. కుంటాల(కె) మాజీ సర్పంచ్ అశోక్ తల్లి మరణం, వెంకటాపూర్ గ్రామానికి చెందిన ఆడే గులాబ్ సింగ్ తండ్రి మృతితో ఆయా కుటుంబాలను సందర్శించి పరామర్శించారు. మృతి కారణాలను అడిగి తెలుసుకున్నారు.



# ఆర్థిక ప్రగతిపై ప్రశ్నావళిని నమోదు చేయండి

**చెన్నూర్, జూలై 19 (ప్రభాత సమాచారం)**

ఆర్థిక ప్రగతిపై ప్రశ్నావళిని సేకరించి, నమోదు చేయాలని జిల్లా పంచాయతీ అధికారి, మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వర రావు ఆదేశించారు. మంచిర్యాల జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం శుక్రవారం చెన్నూరు మండల కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. పంచాయత్ అడ్వాన్స్మెంట్ ఇండెక్స్‌పై మండల స్థాయి అవగాహన సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి, టీవోటీలు మాట్లాడారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను సాధించిన ప్రగతిపై ఉన్న ప్రశ్నావళిని రెవెన్యూ శాఖ, పంచాయతీ రాజ్ శాఖ, రూరల్ డెవలప్మెంట్ శాఖ, వ్యవసాయ శాఖ, విద్యా శాఖ, ఐసీడీఎస్, ఆరోగ్య శాఖ, ఆర్ డబ్ల్యుఎస్, మిషన్ భగీరథ, ఎలక్ట్రిసిటీ, పోలీస్ శాఖ, హౌసింగ్ శాఖల వారి సహకారంతో పంచాయతీ కార్యదర్శులు రెండు రోజుల్లో సేకరించాలన్నారు. సంబందిత పోర్టల్ లో నమోదు చేయాలని, ఆయా శాఖల అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని మండల ప్రత్యేకాధికారి సూచించారు. గ్రామంలో ఎలాంటి అంటువ్యాధులు ప్రబలకుండా వారానికి రెండు సార్లు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని, రానున్న రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున గ్రామ ప్రజలకు అవగాహన కల్పించాలని పంచాయతీ కార్యదర్శులు, ఆరోగ్య శాఖ సిబ్బందికి చెందిన ఏఎన్ఎంలు, ఆశ అంగన్వాడీ సిబ్బందికి జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాలు జారీ చేశారు. మండల పంచాయతీ అధికారి ఎండీ అజ్మత్ అలీ, చెన్నూరు మండలంలోని మండల స్థాయి అధికారులు, అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు హాజరయ్యారు.



## బీజేపీలో పలవురి చేరిక



**చింతలమానేపల్లి, జూలై 19 (ప్రభాత సమాచారం)**

చింతలమానేపల్లి మండల కేంద్రంలో శుక్రవారం మాజీ ఎంపిటిసి జాడి తిరుపతి - సుశీల ని వారి స్వగృహంలో భారతీయ జనతా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన సిర్పూర్ శాసన సభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలు కలిసికట్టుగా పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలన్నారు. పార్టీలో చేరిన వారిలో జాడి బుదాజి, జాడి శ్యాంరావ్, చెంద్రీ శ్యామ్ రావ్, గోలేటి శంకర్, ముంజంకార్, భగవాన్, మహేష్ ఉన్నారు.

## శాంతిఖనిగని అభివృద్ధికి కృషి



**బెల్లంపల్లి, జూలై 19 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి పట్టణంలోని శాంతిఖని గని అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని సింగరేణి ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన గనిని సందర్శించారు. గని ఉత్పత్తి, ఉత్పాదకత వివరాలను గని మేనేజర్ సంజయ్కుమార్ సిన్హాను అడిగి తెలుసుకున్నారు. గని భవిష్యత్తు ప్రశ్నార్థకంగా ఉన్న సమయంలో తాను గని ఏజెంట్ అధికారిగా ఉత్పత్తి పెంచడానికి విశేష కృషి చేసినట్లు వివరించారు.

## శిశువులకు పాలు ఇచ్చే గది ఏర్పాటు చేయాలి

**ఖానాపూర్, జూలై 19 (ప్రభాత సమాచారం)**



ఖానాపూర్ బస్టాండ్‌లో చిన్నపిల్లలకు పాలు ఇచ్చే గదిని ఏర్పాటు చేయాలని ఎన్.హెచ్.ఆర్.సి ఖానాపూర్ కమిటీ చైర్మన్ షకీల్ ఆర్టీసీ ఎండి సజ్జనర్‌కు వినతి పత్రం పంపారు. ఖానాపూర్ బస్టాండ్‌కు రోజు వందల సంఖ్యలో ప్రయాణికులు వస్తారని, వారి మధ్య బహిరంగంగా పిల్లలకు పాలు ఇవ్వడానికి పిల్లల తల్లు లు ఇబ్బంది పడుతున్నారని అందులో పేర్కొన్నారు. బస్టాండ్ ప్రాంగణంలో ఫీడింగ్ రూమ్ ఏర్పాటు చేయాలని కోరారు.

## పీసీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థికి సైకిల్ అందచేత

**జన్నారం, జూలై 19 (ప్రభాత సమాచారం)**

మండలంలోని అక్కపెల్లిగూడ, పొనకల్‌లోని ప్రైమరీ స్కూల్‌లోని విద్యార్థికి పిసిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం జాదవ్ ఉమేష్ అనే విద్యార్థికి సైకిల్ అందజేశారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రవీణ్ మాట్లాడుతూ.. ఫౌండేషన్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామనివెల్లడించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు శంకర్, భాస్కర్ గౌడ్, గంగన్న, సతీష్, రాజన్న, హెడ్‌మాస్టర్లు శ్రీనివాస్ పాల్గొన్నారు.




## బోనాలతో వశిష్ట విద్యార్థుల సందడి



**నిర్మల్, జూలై 19 (ప్రభాత సమాచారం)**

ఆషాఢ మాసాన్ని పురస్కరించుకొని స్థానిక వశిష్ట హై స్కూల్ ఆదర్శ్ నగర్ యందు బోనాల పండుగ ఉత్సవాలను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు అమ్మవారి వేషధారణలో విద్యార్థులు పోతురాజు విన్యాసాలు చేపట్టి ఆకట్టుకున్నారు. తెలంగాణ సాంప్రదాయంలో విద్యార్థులు అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్ బోనాల ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించుతు, ఈ యేడాది వర్షాలు బాగా కురవాలని పంటలు బాగా పండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండంట్ మరియు ప్రిన్సిపాల్ శ్రీమతి గొల్లపల్లి మాధవి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డుకు మరమ్మతులు చేయాలంటూ విద్యార్థుల ఆందోళన

**కాగజ్‌నగ్, జూలై 19 (ప్రభాత సమాచారం)**

కాగజ్‌నగర్ మండలంలోని భట్టుపల్లి బిదహెగం రహదారిపై శుక్రవారం విద్యార్థులు ఆందోళన చేపట్టారు. జీడిచేను పాఠశాలకు వెళ్లి రహదారి అధ్వానంగా మారింది. కనీసం మర్మతులు చేయడం లేదని పలు మార్లు విన్న విచుకున్న పట్టించువకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మర్మతులు చేసేంతవరకు ఆందోళన విరమించే ప్రసక్తి లేదు అంటూ రోడ్డు పై బైఠాయించారు. అధికారులు వచ్చి తమకు స్పష్టమైన హామీ ఇచ్చేంత వరకు ఆందోళన విరమించేది లేదని భీష్మించుకు కూర్చునానరు. దీంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడింది. ఇరువైపుల వాహనాలు నిలిచిపోయాయి. అధికారులు రోడ్డును సందర్శించిహామీ ఇవ్వడంతో విద్యార్థులు ఆందోళన విరమించారు.





## వృద్ధుడి దారుణ హత్య

### డాగ్ స్క్వాడ్‌తో దుండగుల కోసం గాలింపు

**కుభీర్, జూలై 19 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా కుభీర్ మండలం చాత గ్రామంలో వృద్ధుడిని దుండగులు దారుణంగా హత్య చేశారు. కుభీర్ ఎస్సై కృష్ణారెడ్డి తెలిపిన ప్రకారం వివరాలు .. మండలంలోని చాత గ్రామానికి చెందిన తాళ్లపల్లి బలరాం గౌడ్ (70) అనే వృద్ధుడు గురువారం దుకాణంలో తెల్ల కల్లును విక్రయించి ఇంటికి వెళ్లిపోయాడు. గురువారం ఉదయమే బలరాం గౌడ్ కుమారుడు తన భార్య పిల్లలతో కలిసి వేములవాడకు అత్తగారింటికి వెళ్లారు. అర్ధరాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో దుండగులు లోనికి ప్రవేశించి బలరాం గౌడ్ కత్తితో మెడ కోసి హత్య చేశారని తెలిపారు. స్థానికులు కుభీర్ పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించడంతో అక్కడికి చేరుకున్న భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్, ఎస్సై సంఘటన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం ఫింగర్ ప్రింట్స్, డాగ్ స్క్వాడ్ బృందాలను పిలిపించి వివరాలను నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. పంచనామా అనంతరం శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం భైంసా ఆసుపత్రికి తరలించారు. కుమారుడు రమేష్ ఫిర్యాదు మేరకు కేసును నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

## కోనప్ప చిత్రపటానికి పాలాభిషేకం

**కౌటాల, జూలై 19 (ప్రభాత సమాచారం)**

కౌటాల ప్రాంతంలో 132 కె. వి సబ్ స్టేషన్‌ను కోనేరు కోనప్ప ప్రయత్నాలతో నిర్మించడంతో, గతంలో విద్యుత్ సమస్యలతో బాధపడిన రైతులకు రెండు పంటలు సాగు చేసే అవకాశం ఏర్పడింది. ఎనిమిది వేల కొత్త విద్యుత్ కనెక్షన్లు, పన్నెండు 33 కెవి సబ్ స్టేషన్లు నిర్మాణం వల్ల ఈ ప్రాంత రైతులు వలసలు ఆపి, మిర్చి వంటి పంటల్లో కోట్ల ఆదాయం సంపాదిస్తున్నారు. కోనప్ప దూరదృష్టితో రైతుల ఆర్థికాభివృద్ధికి ఈ ప్రాజెక్టు దోహదపడిందని ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.



## అవగాహనతోనే టీబీ నియంత్రణ సాధ్యం



**తాండూర్, జూలై 19 (ప్రభాత సమాచారం)**

క్షయ వ్యాధిపై అవగాహన, సత్వర వ్యాధి నిర్ధారనే రోగి ప్రాణాలను కాపాడటంతోపాటు వ్యాప్తిని నియంత్రించగలమని మంచిర్యాల జిల్లా క్షయ నివారణాధికారి డాక్టర్ సుధాకర్ నాయక్ అన్నారు. శుక్రవారం తాండూర్ పీహెచ్సీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో వైద్య శిబిరం నిర్వహించారు. శిబిర పర్యవేక్షణకు వచ్చిన డాక్టర్ సుధాకర్ నాయక్ హాజరైన రోగులు, ప్రజలతో మాట్లాడారు. రెండు వారాలకు పైగా దగ్గు లక్షణాలు ఉంటే క్షయ వ్యాధిగా అనుమానించాలన్నారు. జిల్లాలోని ప్రతి ఆరోగ్య కేంద్రంలో వ్యాధి నిర్ధారణ తెమడ పరీక్షలు ఉచితంగా చేస్తున్నారన్నారు. క్షయ వ్యాధి నిర్ధారణ జరిగితే ఉచితంగా చికిత్స అందిస్తూ, చికిత్స పూర్తయ్యే వరకు ప్రతినెల వెయ్యి రూపాయల చొప్పున పోషణ భత్యాన్ని ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. వ్యాధి నిరోధక శక్తి తక్కువ ఉన్నవారికి ఈ వ్యాధి తొందరగా వ్యాపిస్తుందని, అందుకు అన్ని రకాల పోషకాలు దొరికే ఆహారాన్ని తీసుకోవడం ఉత్తమ మార్గం అన్నారు. సత్వరమే వ్యాధి నిర్ధారణ జరిగి చికిత్స ప్రారంభించి వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చు అని తెలిపారు. తుంపర్ల ద్వారా ఒకరి నుంచి ఇంకొకరికి వ్యాప్తి చెందే ఈ వ్యాధి మద్యం సేవించే వారికి పొగాకు నమిలే వారికి సోకే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ శిబిరంలో అవసరం ఉన్నవారికి అన్ని రకాల పరీక్షలు చేశారు. అలాగే ఎక్స్ రే అవసరం ఉన్నవారిని బెల్లంపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి 102 వాహనం ద్వారా తీసుకెళ్లి పరీక్షల నిమిత్తం తిరిగి మరల తీసుకొని రావడం జరుగుతుందన్నారు. శిబిరంలో బీపీ, షుగర్, హెచ్ఐవీ, హెపటైటిస్, టీబీ పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో డాక్టర్లు జాన్సీరాణి, లక్ష్మిప్రసన్న, ఎంపీడీవో శ్రీనివాస్, గ్రామపంచాయతీ సెక్రటరీ దివాకర్, సీహెచ్ వో వెంకటేశ్వర్లు, డిస్ట్రిక్ట్ ఇంచార్జి మధుబాబు, టీబీ సూపర్ వైజర్ శశికాంత్, ఆకౌంటెంట్ మురళి, ఐసీటీసీ కౌన్సిలర్ జగన్మోహన్, శ్రీలత, ఆర్బియేస్కె సిబ్బంది, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, సూపర్ వైజర్లు తార, రమాదేవి, ప్రసన్న, ఏఎన్ఎంలు శోభ, తిరుపతమ్మ, దేవి పాల్గొన్నారు.

# విజ్ఞానశాస్త్రంపై ఆసక్తి పెంచాలి



**నిర్మల్, జూలై 19 (ప్రభాత సమాచారం)**

విజ్ఞానశాస్త్రంపై విద్యార్థుల్లో ఆసక్తి కలిగించాలని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు అన్నారు. జిల్లా కేంద్రంలోని జుమ్మెరాతేపేట్ పాఠశాలలో ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న అటల్ టింకరింగ్ ల్యాబ్ శిక్షణ శిబిరాన్ని శుక్రవారం సందర్శించారు. విద్యార్థులను భవిష్యత్ శాస్త్రవేత్తలుగా రూపొందించడానికి అటల్ టింకరింగ్ శిక్షణ తోడ్పడుతుందన్నారు. ఈ ప్రయోగశాలను జిల్లాలోని 17 పాఠశాలలకు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా పాఠశాలలకు విలువైన విజ్ఞాన శాస్త్ర ప్రయోగశాల పరికరాలు, ఒక లాప్టాప్, 25 టేబుళ్లు, మొత్తం రూ.25 లక్షల విలువైన సామగ్రి పాఠశాలలకు చేరిందన్నారు. వాటి వినియోగంపై రాష్ట్రస్థాయి నుంచి కోఆర్డినేటర్లు ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు.

# కేకే-ఓసీలో విలువైన కేబుల్ చోరీ

**మందమర్రి, జూలై 19 (ప్రభాత సమాచారం)**



మందమర్రి ఏరి యాలోని కేకే-ఓసీ లో సుమారు రూ.60వేల విలు వైన 80 నుంచి 90 మీటర్ల ఫ్లెక్సెబుల్ వైర్ దొంగలు ఎత్తుకెళ్లారు. ఓసీలో పంపు వద్ద వినియోగించడానికి సిద్ధంగా ఉంచిన కేబుల్ను కట్ చేసి అక్కడే పైకవర్ తొలిచి తీసుకెళ్లారు. విధి నిర్వహణలో ఉన్న సెక్యూరిటీ నిర్లక్ష్యంతోనే చోరీ జరినట్లు తెలుస్తోంది. దొంగలు కేబుల్ను తొలిచి ఎత్తుకెళ్లే వరకూ సెక్యూరిటీకి కనిపించకపోవడం విడ్డూరం. ఈ విషయమై. ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ నగునూరి రవిని సంప్రదించగా, కేబుల్ చోరీకి గురైంది నిజమేనని తెలిపారు. దీనిపై పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.



# మీ స్పెర్మ్ కౌంట్ తగ్గిపోతుందా?

సంతాన సమస్యలు అనేది ప్రపంచవ్యాప్తంగా అనేక మంది దంపతులు ఎదుర్కొంటున్న సమస్య. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం, సుమారు 15% జంటలు సంతానలేమితో బాధపడుతున్నారు. ఇది స్త్రీలు, పురుషులు ఇద్దరిలోనూ సమస్యల వల్ల కలగవచ్చు. అయితే పురుషులలో సంతానలేమికి స్పెర్మ్ కౌంట్ తక్కువగా ఉండటం. స్పెర్మ్ కణాలు (Sperm Cells) అండం వైపు కదలలేకపోవడం, అసాధారణ ఆకృతి గల స్పెర్మ్ కణాలు, అసలు శుక్రకణాలు లేకపోవడం ప్రధాన కారణంగా చెప్పుకోవచ్చు. లైంగికంగా సంక్రమించే వ్యాధులు, ఎపిడిడిమైటిస్ లేదా ఆర్కిటిస్ వంటివి వీర్య కణాల ఉత్పత్తిని ప్రభావితం చేయవచ్చు. వృషణాలు శరీర ఉష్ణోగ్రత కంటే తక్కువగా ఉండాలి. అధిక వేడిలో పనిచేయడం, వేడి నీటి స్నానాలు, హాట్ టబ్‌లను ఎక్కువగా ఉపయోగించడం, ల్యాప్‌టాప్‌ను ఒడిలో పెట్టుకుని ఎక్కువసేపు వాడటం వల్ల వీర్య కణాల ఉత్పత్తి తగ్గుతుంది. పొగ త్రాగడం, అధికంగా మద్యం సేవించడం వీర్య కణాల నాణ్యత, సంఖ్య చలనశీలతపై ప్రతికూల ప్రభావం చూపుతాయి. ఊబకాయం (Obesity) హార్మోన్ల అసమతుల్యతకు దారితీసి, వీర్య కణాల సంఖ్యను తగ్గించవచ్చు. విటమిన్లు (విటమిన్ సి, డి), జింక్, ఫోలిక్ యాసిడ్ వంటి పోషకాల లోపం వీర్య కణాల ఆరోగ్యానికి అవరోధంగా మారవచ్చు. బిగుతుగా ఉండే లోదుస్తులు వృషణాల వద్ద వేడిని పెంచి, వీర్య కణాల ఉత్పత్తిని ప్రభావితం చేయగలవు. వృషణాల వేడికి గురికాకుండా చూసుకోవాలి.

**పెరగాలంటే ఏం చేయాలి**

అయితే ఆహారపు అలవాట్లు, జీవనశైలిలో మార్పుల ద్వారా స్మెర్ప్ కౌంట్ పెంచుకోవచ్చు. ప్రతిరోజూ ఖచ్చితంగా వ్యాయమం చేయాలి. రోజూ పొద్దున టిఫిన్ చేయడం కంటే బదులుగా మొలకెత్తిన విత్తనాలు (Sprouts) తినండి. జీవమున్న మొలకలు బతుకున్న సెర్మ్ కౌంట్‌ను పెంచుతాయి. ఆ తరువాత ఓ గంటసేపు గ్యాప్ ఇచ్చి ఏదైనా ఓ పండు లేదా కూరగాయ జ్యూస్ ను తాగండి. మళ్లీ మధ్యాహ్నం అన్నం తినేయండి. రాత్రికి అన్నం బదులుగా నానబెట్టిన డ్రై ఫ్రూట్స్ నాలుగు రకాలు పెట్టుకుని తినండి. వీటితో పాటుగా పండ్లను తినండి. ముఖ్యంగా దానిమ్మ జ్యూస్ స్పెర్మ్ కౌంట్ పెరగడానికి బాగా సహాయపడుతోంది. ఇలా ఓ మూడు నెలల పాటు క్రమం తప్పకుండా చేస్తే స్పెర్మ్ కౌంట్ లో తేడాలను గమనించవచ్చు. స్పెర్మ్ కౌంట్ రిఫ్రెష్‌కు 70నుంచి 80 రోజులసమయం పడుతుంది. దాక్టర్ల వద్దకు వెళ్లకుండానే స్పెర్మ్ కౌంట్ పెరుగుదలను గమనించవచ్చు.



## మహారాష్ట్ర ఛాంపియన్‌గా
# మంచిర్యాల వాసి

### బ్యాడ్మింటన్ అండర్-19
### విజేతగా నిలిచిన అల్లువెల్లి అర్జున్

**మంచిర్యాల, జూలై 19 (ప్రభాత సమాచారం)**

మహారాష్ట్ర నాందేడ్ జిల్లాలో ఈ నెల 14 నుంచి 18 వరకు జరిగిన యోనెక్స్ సన్ రైస్ మహారాష్ట్ర జూనియర్ స్టేట్ సెలెక్షన్ బ్యా డ్మింటన్ టోర్నమెంట్‌లో అండర్-19 సింగిల్స్ విభాగంలో అల్లువెల్లి అర్జున్ విన్నర్‌గా నిలిచాడు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని హైటెక్ సిటీ నివాసి అల్లువెల్లి రఘునాథ్ రెడ్డి- హేమ దంపతుల కుమారుడైన అర్జున్ చిన్నప్పటి నుంచి బాంబేలో బ్యాడ్మింటన్‌లో శిక్షణ పొందాడు. ఇతని తల్లిదండ్రులు ముంబాయిలో ఉద్యోగం చేస్తున్నారు. శిక్షణలో మరింత మెలుకువలు సాధించేందుకు అతన్ని హైదరాబాద్ లోని భాస్కర్ బాబు బ్యాడ్మింటన్ అకాడమీలో శిక్షణ ఇప్పించారు. మహారాష్ట్రలోని ముంబాయి ఉపనగర్ జిల్లా నుంచి ప్రాతినిథ్యం వహించి 16 సంవత్సరాల వ యసు ఉన్నప్పటికీ అండర్ 19 రాష్ట్ర ఛాంపియన్‌గా నిలిచాడు. ఫైవల్ మ్యాచ్‌లో ముం బాయికి చెందిన ఆర్యన్ తల్వార్ పై 21-16, 21-16 స్కోర్ తేడాతో గెలుపొంది ప్రథమ స్థానాన్ని సాధించాడు. శుక్రవారం జరిగిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో నాందేడ్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అభినాష్ కుమార్, బ్యాడ్మింటన్ సెక్రటరీ డీపీ సావంత్ల నుంచి బహుమతిని అందుకున్నారు. దీంతో సెప్టెంబర్ నెలలో జరిగే జోవ ల్ స్థాయి పోటీలకు అరత సాధించాడు. అర్జున్ గెలుపు పట్ల తాత, నానమ్మలైన అల్లువెల్లి తిరుపతి రెడ్డి, ప్రేమలతలతో పాటు హైటెక్ సిటీ వాసులు, అతని బంధుమిత్రులు సంతోషం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.



# మాట తప్పిన కాంగ్రెస్

### ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకష్ణ మాదిగ
### నిర్మల్‌లో వికలాంగుల మహా గర్జన సదస్సు

**నిర్మల్, జూలై 19 (ప్రభాత సమాచారం)**

ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడంలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్నారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం వికలాంగుల చేయూత పింఛన్దారుల మహా గర్జన సన్నాహక సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా మందకృష్ణ హాజరై మాట్లాడారు. పింఛన్దారులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చాలన్నారు. గద్వాల నుంచి మొదలైన ఈ సభలు వచ్చే నెల 12 వరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో నిర్వహిస్తామని తెలిపారు. 20 నెలల్లో వికలాంగులు, వితంతువులు, బీడీ కార్మికులు రూ.40 వేలు నష్టపోయారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రతిపక్ష పాత్ర పోషించకుండా కాలం వెల్లదీస్తోందని మండిపడ్డారు. ఇప్పటికైనా వికలాంగులకు పెన్షన్ రూ.6 వేలు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, నేత, గీత, బీడీ కార్మికులకు, డయాలసిస్, హెచ్ఐవీ రోగులకు రూ.4 వేలు, కండరాల క్షీణిత కలిగిన వారికి రూ.15 వేల పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆగస్టు 13న హైదరాబాద్‌లో పింఛన్ దారుల మహా గర్జన సభను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. వికలాంగు ల పోరాట సమితి జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్యవంశీ, వీహెచ్పీఎస్ నాయకులు రాజేశ్వర్, వినోద్, భూమేష్, లత, పోసాని, కళావతి, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు శ్రీను, ఎంఎస్పీ కోఆర్డినేటర్ రవి పాల్గొన్నారు.

# పంచాయతీల అభివృద్ధికి సమష్టిగా కృషి చేయాలి

**కుంటాల, జూలై 19 (ప్రభాత సమాచారం)**

పంచాయతీల అభివృద్ధికి సమష్టిగా కృషి చేయాలని అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ సూచించారు. మండలంలోని సూర్యాపూర్ గ్రామంలో శుక్రవారం పర్యటించారు. పల్లెలన్నీ పచ్చదనంతో కళకళలాడేందుకు వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు. గ్రామాల్లో సేకరించిన చెత్తను తడి, పొడిగా వేరుచేసి వర్మీకంపోస్టు తయారు చేసి ఆదాయం పొందాలని సూచించారు. అనంతరం ఓలా ప్రాథమిక పాఠశాలను పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని ఆదేశించారు. ఆయన వెంట ఎంపీడీవో అల్లాడి వనజ, ఎంపీవో



రహీంఖాన్, ఏపీవో నవీన్, శ్రావణ్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు రాజు, రాజబాపు, గంగాప్రసాద్ పాల్గొన్నారు.



# జీవో 60 ప్రకారం వేతనాలు చెల్లించాలి

**ఆసిఫాబాద్, జూలై 19 (ప్రభాత సమాచారం)**

ఆసిఫాబాద్ మున్సిపాలిటీ పరిధిలో పనిచేస్తున్న కార్మికులకు జీవో నం.60 ప్రకారం వేతనాలు చెల్లించాలని సీఐ టీయూ జిల్లా అధ్యక్షుడు రాజేందర్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని చిల్డ్రన్స్ పార్కులో శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఆయన మా ట్లాడుతూ ఆసిఫాబాద్ గ్రామ పంచాయతీ నుంచి మున్సిపల్గా మారి 17 నెలలు గడుస్తున్నా కార్మికులకు జీవో 60 ప్రకారం వేతనాలు చెల్లించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకోవాలని, లేనిపక్షంలో సమ్మెలోకి వెళ్తామని హెచ్చరించారు. సమ్మెకు మున్సిపల్ కమిషనర్, కలెక్టర్ బాధ్య త వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. సమావేశంలో మున్సిపల్ యూనియన్ అధ్యక్షుడు మాట్లరాజయ్య, కార్యదర్శులు తోట సమ్మయ్య, నాయకులు బాలేశ్, ప్రభాకర్, శంకర్ పాల్గొన్నారు.

# హామీలు అమలు చేయాలి

**మంచిర్యాల, జూలై 19 (ప్రభాత సమాచారం)**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ డిమాండ్ చేశారు. శుక్రవారం రాత్రి జిల్లా కేంద్రంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దివ్యాంగులకు రూ.6వేలు, ఒంటరి మహిళలు, వితంతువులు, వృద్ధులకు రూ.4వేలు పింఛన్ ఇవ్వాలన్నారు. హామీలు అమలుపర్చకుంటే ఆగస్టు 13న పింఛన్దారులతో చలో హైదరాబాద్ మహాగర్జన చేపడుతామన్నారు. వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ కోర్ కమిటీ వైస్ చైర్మన్, జిల్లా ఇంచార్జి సత్యనారాయణ, జిల్లా అధ్యక్షుడు అప్పారావు, మందమర్రి, లక్సెట్టిపేట మండల అధ్యక్షులు రమేష్, ప్రకాష్ పాల్గొన్నారు.



## ఓసీసీ 'గుర్తింపు'
# ఎన్నికలపై మళ్లీ నిరాశ



**కాసిపేట, జూలై 19 (ప్రభాత సమాచారం)**

మండలంలోని దేవాపూర్ ఓరియంట్ సిమెంటు కంపెనీ (ఓసీసీ) గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలపై కార్మికులు, కార్మిక సం ఘాల నాయకులకు నిరాశే ఎదురైంది. కార్మిక విశాఖ అధికారులు ఎన్నికల నిర్వహణలో నాలుగేళ్లుగా జాప్యం చేస్తున్నారు. చివరికి కోర్టు ఆదేశాలతో ఎన్నికలకు ముందుకొచ్చినా కొందరి ఒత్తిడితో పథకం ప్రకారం జాప్యం చేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. ఎన్నికల ప్రక్రియ ప్రారంభించినట్లు హైకోర్టుకు సమర్పించేందుకు పది రోజుల క్రితం గుర్తులు కేటాయించగా.. తిరిగి 18న శుక్రవారం షెడ్యూల్, ఎన్నికల తేదీ ప్రకటిస్తామని పేర్కొన్నారు. తీరా అధికారులు స్పందించకపోవడంపై కార్మికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఏదో ఒక విధంగా స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే వరకు సాగదీస్తూ 'స్థానిక' ఎన్నికలు ఉన్నందున తర్వాత నిర్వహిస్తా మని అధికారులు తప్పించుకునే ప్రయత్నాలు చేస్తున్నారనే విమర్శలున్నాయి. ఈ నెల 22న కోర్టుకు ఎన్నికల షెడ్యూల్ సమర్పించాల్సి ఉన్నందున అధికారులు ఏం నిర్ణయం తీసుకుంటారా అని కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు ఎదురుచూస్తున్నారు.



## 'విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలి'

**నార్నూర్, జూలై 19 (ప్రభాత సమాచారం)**

విద్యార్థిని విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలని మెడికల్ ఆఫీసర్ జితేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం నార్నూర్ మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఏకలవ్య పాఠశాలలో ఏర్పాటు చేసిన 'ఆరోగ్య పాఠశాల' కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.కార్యక్రమంలో ఆంజనేయులు, తులసీదాస్, చరణ్ దాస్ తదితరులున్నారు.

## స్వగ్రామానికి చేరిన మృతదేహం

**మామడ, జూలై 19 (ప్రభాత సమాచారం)**

మండలంలోని పొన్కల్ గ్రామానికి చెందిన కోటగిరి శ్రీనివాస్ ఈ నెల 14న అబుదాబి దేశంలో కంపెనీలో విధులు నిర్వహిస్తుండగా గుండెపోటుతో మృతి చెందాడు. శుక్రవారం స్వగ్రామానికి మృతదేహం చేరుకోగా అంత్యక్రియలు నిర్వహించారు. గల్ఫ్ వర్కర్స్ అవేర్నెస్ సెంటర్ ఆధ్వర్యంలో మృత దేహాన్ని అబుదాబి నుంచి స్వగ్రామానికి చేరుకునేలా చర్యలు తీసుకున్నారు.

## రెచ్చగొట్టేలా పోస్టు పెట్టిన ఒకరిపై కేసు

**ఆదిలాబాద్, జూలై 19 (ప్రభాత సమాచారం)**

రెచ్చగొట్టేలా పోస్టులు పెట్టి శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరించిన ఆదిలాబాద్ పట్టణానికి చెందిన పద్మవార్ రాకేశ్‌పై కేసు నమోదు చేసినట్లు టూ టౌన్ సీఐ కరుణాకర్ తెలిపారు. శుక్రవారం టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఇందుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. ప్రజాశాంతికి భంగం కలిగించేలా, వివాదాలు సృష్టించేలా సోషల్ మీడియాలో పోస్టు పెట్టిన రాజేష్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అతడి నుంచి సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గ్రూపులు, మతాలు, కులాల మధ్య చిచ్చు పెట్టేవారి పై ప్రత్యేక నిఘా పెట్టినట్లు పేర్కొన్నారు.

## బైక్ చోరీ నిందితుడి రిమాండ్

**ఆదిలాబాద్, జూలై 19 (ప్రభాత సమాచారం)**

ద్విచక్ర వాహనం చోరీకి పాల్పడిన తంతోలి గ్రామానికి చెందిన పురాణం పోశెట్టిని అరెస్ట్ చేసి రిమాండుకు తరలించినట్లు వన్టౌన్ సీఐ సునీల్ కుమార్ తెలిపారు. గత నెల 20న మహారాష్ట్రకు చెందిన ఆదిల్ రాజ తన అత్తగారి ఊరైన ఆదిలాబాద్కు వచ్చాడు. ఆయన భార్య ఆరోగ్యం బాగా లేకపోవడంతో ఈనెల 7న ద్విచక్ర వాహనాన్ని రాణిసతీజీ సమీపంలోని షాప్ ముందు పార్కింగ్ చేశారు. తిరిగి వచ్చి చూసేసరికి ద్విచక్రవాహనం కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. శుక్రవారం తంతోలి నుంచి ఆదిలాబాద్ వైపు పోశెట్టి సదరువాహనంతో వస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు.

## చికిత్స పొందుతూ మృతి

**సారంగాపూర్, జూలై 19 (ప్రభాత సమాచారం)**

మండలకేంద్రానికి చెందిన ఉడుత భూమేశ్ (35) చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. పోలీసులు, మృతుడి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. భూమేశ్ కొంతకాలంగా మద్యానికి బానిసయ్యాడు. ప్రతీరోజు అతిగా మద్యం సేవించి ఏ పనీ చేయ కుండా ఖాళీగా ఉండేవాడు. ఆయన భార్య లత ఈనెల 10న మద్యం సేవించవద్దని అతడిని తీవ్రంగా మందలించింది. ఈక్రమంలో మద్యం మత్తులో గుర్తు తెలియని పురుగుల మందు తాగి అపస్మారక స్థితికి చేరుకున్నాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే మొదట నిర్మల్ ప్రభుత్వ ఆస్పత్రికి, అక్కడి నుంచి ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలున్నారు. ఎస్సై శ్రీకాంత్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఆదిలాబాద్ జిమ్‌లో డ్రగ్స్, స్టెరాయిడ్స్ కలకలం

- 20 ఎంఎల్ డ్రగ్, 36 స్టెరాయిడ్స్ టాబ్లెట్స్, మూడు డ్రగ్ ఇంజక్షన్లు స్వాధీనం
- లయన్ ఫిట్నెస్ జిమ్ సీజ్ చేసిన పోలీసులు
- మున్సిపాలిటీ ట్రేడ్ లైసెన్స్ రద్దు
- వివరాలు వెల్లడించిన ఆదిలాబాద్ డీఎస్పీ జీవన్ రెడ్డి

**ఆదిలాబాద్, జూలై 19 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ లోని ఓ జిమ్ లో డ్రగ్స్ లభ్యం కావడం కలకలం రేపింది. ఆదిలాబాద్ పట్టణంలోని వినాయక చౌక్ వద్ద గల లయన్ జిమ్ లో డ్రగ్స్ తీసుకుంటున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు, రెవెన్యూ అధికారులు శుక్రవారం దాడులు చేపట్టారు. ఈ సందర్భంగా జిమ్ లో స్టెరాయిడ్స్ మాత్రలు, ఇంజెక్షన్లు స్వాధీనం చేసుకున్నారు. జిమ్ నిర్వాహకుడు షేక్ ఆదిల్ చట్ట వ్యతిరేకంగా డ్రగ్సును తీసుకుంటూ.. స్టెరాయిడ్స్ ను జిమ్ కు వచ్చే వారికి అందజేస్తున్నట్లు డీఎస్పీ జీవన్ రెడ్డి తెలిపారు. కాగా ఈ దాడుల్లో 20 ఎంఎల్ ఏఎంపి ఇంజక్షన్ బాటిల్, 3 ఇంజక్షన్లు, 36 స్టెరాయిడ్స్ టాబ్లెట్లు, సర్జరీకి వాడే డ్రగ్ 3 ఇంజక్షన్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ మేరకు నిందితుడిపై కేసు నమోదు చేసి,లయాన్ జిమ్ ను సీజ్ చేయడం జరిగిందని




తెలిపారు. ఇందులో తహసీల్దార్ శ్రీనివాసరావు, వన్ టౌన్ సీఐ సునీల్ కుమార్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇండికా ఈజీ కలర్ షాంపు తాగి మహిళ ఆత్మహత్యాయత్నం

**జన్నారం, జూలై 19 (ప్రభాత సమాచారం)**

జన్నారం మండలానికి చెందిన ఎండీ సీమా ఇండికా ఈజీ కలర్ షాంపు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. జన్నారంలోని పొలం గట్టుపై కూర్చుని ఆత్మహత్య చేసుకుంటున్నట్లు 'డయల్ 100'కు ఫోన్ చేయగా ఎస్సై అనూష వెంటనే సిబ్బందిని అక్కడికి పంపారు. గ్రామస్తులు అప్పటికే 108కు సమాచారం ఇచ్చారు. పోలీసుల సహాయంతో 108 అంబులెన్స్ ద్వారా జన్నారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం లక్సెట్టిపేటకు తీసుకెళ్లారు. తాను వేసుకున్న నారు మడిలో తన బావ ముజీబొద్దీన్ గడ్డి మందు చల్లడంతోనే నారు ఎండి పోయిందని, భూమి విషయంలో కొన్ని రోజులుగా ఇబ్బంది పెడుతున్నట్లు ఆమె ఆరోపించింది. అందుకే మనస్తాపంతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు సీమ పేర్కొంది. ఈ విషయంపై ముజీబొద్దీన్ ను సంప్రదించగా భూమి విషయంలో కోర్టు ఇంజక్షన్ ఆర్డర్ ఇచ్చిందని, కావాలనే తనను బద్నాం చేస్తుందని తెలిపారు. కోర్టు పరిధిలో ఉన్నందున పొలం వద్దకు వెళ్లడం లేదని పేర్కొన్నారు. ఈ విషయంపై ఎస్సై అనూషను సంప్రదించగా 'డయల్ 100'కు ఫోన్ వచ్చినట్లు సమాచారం రాగా వెంటనే సిబ్బందిని అప్రమత్తం చేసి అక్కడికి పంపించినట్లు తెలిపారు. ఈ విషయంలో ఎలాంటి ఫిర్యాదు అందలేదని పేర్కొన్నారు.



## ప్రపంచ మహాసభల్లో జన్నారం మండల వాసి

**జన్నారం, జూలై 19 (ప్రభాత సమాచారం)**

అమెరికాలోని ఫ్లోరిడా అరెంజ్ కౌంటి కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన ప్రపంచ లయన్స్ క్లబ్ మహాసభల్లో మండలంలోని రేండ్లగూడ గ్రామానికి చెందిన లయన్స్ జెడీసీ ఏనుగు శ్రీకాంత్రెడ్డి పాల్గొన్నారు. ప్రపంచ స్థాయిలో లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 107వ వార్షికోత్సవం సందర్భంగా అమెరికాలోని ఫ్లోరిడాలో నిర్వహించిన మహాసభలకు ప్రపంచ నలు మూలల నుంచి 20 వేల మంది హాజరైనట్లు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఇందులో తెలంగాణ రాష్ట్రం నుంచి తనకు అవకాశం వచ్చిందని పేర్కొన్నారు. తనకు అందులో ప్రసంగించే అవకాశం రావడం ఆనందంగా ఉందని తెలిపారు.

## భైంసాలో ఇద్దరు గంజాయి విక్రేతల అరెస్ట్



**ముథోల్, జూలై 19 (ప్రభాత సమాచారం)**

జల్సాలకు అలవాటు పడి దొంగతనాలు చేస్తూ కష్టపడకుండా డబ్బు సంపాదించాలన్న ఆలోచనతో గంజాయి సరఫరా చేస్తున్న ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. శుక్రవారం భైంసారూరల్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్సైలు శంకర్, సుప్రియ వివరాలు వెల్లడించారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. ఈనెల 15న హ్గల్ ఎక్స్ రోడ్డుకు కొద్ది దూరంలో ఇద్దరు వ్యక్తులు కారులో సెల్‌ఫోన్‌ను చూస్తు కూర్చున్నారు. భైంసాలో నివాసముంటున్న మహారాష్ట్ర వాసి దతురి వినోద్, ఆదిలాబాద్కు చెందిన సిందే దినేశ్ వీరి వద్దకు వెళ్లారు. వీరిద్దరు ఎలాంటి సంపాదనలేకుండా జులాయిగా తిరుగుతున్నారు. కారులో ఉన్న ఇద్దరిని చంపేస్తామని భయపెట్టి బీరు బాటిల్‌తో కారు అద్దాలు పగులగొట్టి వారి వద్ద ఉన్న రూ.10వేల నగదు, రెండు సెల్‌ఫోన్‌లు ఎత్తుకువెళ్లారు. అక్కడి నుంచి మహారాష్ట్రకు వెళ్లి తక్కువ ధరకు గంజాయి కొని ఇక్కడ గుర్తు తెలియని వ్యక్తులకు విక్రయిస్తే అధిక డబ్బులు వస్తాయని నిర్ధారించుకున్నారు. మహారాష్ట్ర నుంచి గంజాయి తీసుకు వచ్చి గురువారం పార్డి(బీ) బైపాస్ రోడ్డు వద్ద గుర్తు తెలియని వ్యక్తులకు విక్రయిస్తుండగా పోలీసులు వీరిని పట్టుకున్నారు. వీరి వద్ద 1,070 గ్రాముల గంజాయి, రెండు సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నారు. భైంసా ఏఎస్పీ అవినాశకుమార్ ఆధ్వర్యంలో నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన సీఐ నైలు, ఎస్సైలు శంకర్, సుప్రియ, సిబ్బందిని ఎస్పీ జానకీ షర్మిల అభినందించారు. ఏఎస్సై మారుతి, పోలీసులు, సిబ్బంది ఉన్నారు.

## ఖానాపూర్‌లో బోనాల పండుగ



**ఖానాపూర్, జూలై 19 (ప్రభాత సమాచారం)**

ఖానాపూర్ మండలంలోని బీర్నంది ప్రాథమిక పాఠశాల, హైస్కూల్‌లో ఉమ్మడిగా నిర్వహించిన ముందస్తు బోనాల పండుగ సంబరాలలో ఎంపీడీవో సునీత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల గురించి, బోనాల పండుగ గురించి విద్యార్థులకు వివరించినారు. బోనాల సంప్రదాయాన్ని కొనసాగించాలని సూచించారు. బాలురు పోతురాజుల వేషధారణలో నృత్యాలు చేయగా, బాలికలు బోనం ఎత్తినారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయులు బొంగురాల రవీందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపీలు యాంటిబయాటిక్స్ ఇవ్వొద్దు

**లక్ష్మణచాంద, జూలై 19 (ప్రభాత సమాచారం)**

జిల్లాలోని ఆర్ఎంపీలు యాంటిబయాటిక్స్ రోగులకు ఇవ్వొద్దని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రాజేందర్ ఆదేశించారు. మండలంలోని వడ్యాల్, లక్ష్మణచాంద గ్రామాల్లోని ఆర్ఎంపీ క్లినిక్లను గురువారం తనిఖీ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా చికిత్సచేస్తున్న శాంతి క్లినిక్, వాణి క్లినిక్, మామడ మండలం పరిమండల్ గ్రామంలోని హారిక క్లీనికన్ను సీజ్ చేసినట్లు తెలిపారు. ఆర్ఎంపీలు వారి పేరు ముందు డాక్టర్ అని రాయకూడదని పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట డాక్టర్ సౌమ్య, బారె రవీందర్ ఉన్నారు.

## ప్రతీ ఆదివారం డీలర్లకు శిక్షణ




**ఆసిఫాబాద్, జూలై 19 (ప్రభాత సమాచారం)**

ఇక నుంచి ప్రతీ ఆదివారం డీలర్లకు శిక్షణ తరగతులు నిర్వహిస్తామని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాసరావు తెలిపారు. జిల్లా కేంద్రంలోని జన్కాపూర్ రైతు వేదికలో శుక్రవారం డిప్లొమా ఇన్ అగ్రికల్చరల్ ఎక్స్టెన్షన్ సర్వీసెస్ ఫర్ ఇన్పుట్ డీలర్స్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతీ డీలర్ శిక్షణ తరగతులకు హాజరై విషయ పరిజ్ఞానం పొందాలని సూచించారు. నానో యూరియా వినియోగంపై శిక్షణను జిల్లా కేంద్రంలోని జన్కాపూర్ రైతు వేదికలో శుక్రవారం కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమి టెడ్ ఆధ్వర్యంలో మండల వ్యవసాయాధికా రులు, ఏఈవోలకు నానో యూరియా, డీఏపీ వాడకంపై ఒక రోజు శిక్షణ శిబిరం నిర్వహించారు. సీనియర్ అగ్రనమిస్ట్ సుధాకర్రెడ్డి, కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటె డ్ జోనల్ మేనేజర్ మనోజ్ కుమార్ యూరి యా, డీఏపీ వాడే విధానం, వాటి ఉపయోగాలపై అవగాహన కల్పించారు. డీఏవో శ్రీనివాసరావు, కోరమాండల్ సేల్స్ ఆఫీసర్ శ్రావణ్, ఏడీలు ఏవోలు, ఏఈవోలు పాల్గొన్నారు.

# ఇంటిని కూలుస్తుండగా గోడ కూలి.. ఇద్దరి దుర్మరణం

**కోటపల్లి, జూలై 19 (ప్రభాత సమాచారం)**

కూలి పనికి వెళ్తేనే ఆ కుటుంబం గడిచేది. పొద్దంతా చెమటోడ్చి పని చేయడం.. వచ్చిన కొద్దిపాటి డబ్బుతో కుటుంబాన్ని సాకడం..ఇదీ వారి దినచర్య.. రోజులానే శుక్రవారం కూడా వారు కూలికి వెళ్లారు. కానీ తిరిగి రాలేదు. పనికి వెళ్లిన వారు తిరిగి వస్తారని ఎంతో ఆశగా ఎదురుచూస్తున్న వారి కుటుంబ సభ్యులకు మాత్రం చేదు వార్తే అందింది. పనులకు వెళ్లిన ఆ ఇద్దరూ ఇక తిరిగిరారని... పూర్తి వివరాల ప్రకారం.. కోటపల్లి మండల కేంద్రానికి శేగం తిరుపతి (50) , రెడ్డి మధునయ్య (52) అనే వ్యక్తులు పక్క గ్రామానికి కూలి పనులకు వెళ్లి గోడ కూలడంతో కానరాని లోకాలకు వెళ్లారు. మండల కేంద్రానికి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న బ్రాహ్మణపల్లి గ్రామంలో వెల్మ శ్రీనివాస్ అనే వ్యక్తికి ఇందిరమ్మ ఇల్లు మంజూరైంది. దీంతో అతను నూతన ఇంటిని నిర్మించుకోవాలనుకున్నాడు. ఇందులో భాగంగా అతడు నివాసం ఉంటున్న పాత ఇంటిని కూల్చివేసేందుకు కూలి పనుల నిమిత్తం కోటపల్లికి చెందిన శేగం తిరుపతి, రెడ్డి మధునయ్యలతో పాటు మరో నలుగురిని పనులకు పిలిచాడు. కాగా నలుగురు ఒక వైపు ఇద్దరు మరో వైపు ఉండి పాత గోడలు కూల్చుతున్నారు. ఆ సమయంలో ఒక్కసారిగా గోడ ఆ ఇద్దరిపై పడింది. అయితే ఇంటిపై గోడ భాగం నుంచి తొలగించాల్సి ఉండగా కింద నుంచి తవ్వడం వల్లనే ఒక్కసారిగా గోడ కూలి పనులు నిర్వహిస్తున్న తిరుపతి, మధునయ్యపై పడినట్లు తెలుస్తోంది. దీంతో ఆ పక్కనే పనులు చేస్తున్న కూలీలతో పాటు ఇంటి



కోటపల్లిలో విషాదం

యజమాని, చుట్టు పక్కల వారు ఒక్కసారిగా ఇద్దరిపై పడిన గోడ శిథిలాలను తొలగించారు. అప్పటికే ఆ ఇద్దరు తీవ్ర గాయాలపాలై ఉన్నారు. వెంటనే 108 అంబులెన్స్‌లో క్షతగాత్రులను చెన్నూరుకు తరలిస్తుండగా మార్గమధ్యలో రెడ్డి మధునయ్య మృతిచెందాడు. ఆసుపత్రిలో చికిత్స నిర్వహిస్తుండగా శేగం తిరుపతి మృత్యువాడ పడ్డాడు. ఘటన స్థలాన్ని రూరల్ సీఐ బన్సీలాల్, తహసీల్దార్ రాఘవేంద్రరావు, ఎంపీడీవో నాగేశ్వర్‌రెడ్డి సందర్శించారు. మృతిచెందిన తిరుపతికి భార్య భీమక్కతో పాటు ముగ్గురు కూతుళ్లు ఉండగా రెడ్డి మధునయ్యకు భార్య గతంలోనే మృతిచెందగా కుమారుడు ఉన్నారు. మృతదేహాల ను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజేందర్ పేర్కొన్నారు. నిత్యం కూలి పనులకు వెళ్తూ కుటుం బాలను సాకుతున్న కూలీలు ఇద్దరు మృ తిచెందడంతో ఆ కుటుంబాల్లో విషాదం అలుముకుంది. మృత్యువాత పడ్డ ఇద్దరూ కోటపల్లికి చెందిన వారే కావడంతో కోటపల్లిలో విషాధ చాయలు అలుముకున్నాయి. ఎంతో కొంత సంపాదించి సాయంత్రం ఇంటికి తిరిగి వచ్చే ఇరువురు కానరాని లోకాలకు వెళ్లారన్న సమాచారంతో వారి కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.



## బోనాల జాతర ఏర్పాట్లను పరిశీలించిన డీసీపీ

**రామకృష్ణాపూర్, జూలై 19 (ప్రభాత సమాచారం)**

క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని బొక్కలగుట్ట గాంధారి మైసమ్మ ఆలయంలో ఈ నెల 20న నిర్వహించే బోనాల జాతర ఏర్పాట్లను డిసిపి భాస్కర్ ఏసీపీ రవి కుమార్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా డిసిపి భాస్కర్ మాట్లాడుతూ... బోనాల పండుగ సందర్భంగా పటిష్టమైన పోలీస్ భద్రతను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. జాతరలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ప్రజలు శాంతియుతంగా, సంతోషంగా బోనాల జాతరను జరుపుకోవాలని సూచించారు.

## నిధుల దుర్వినియోగంపై విచారణ జరపండి



**బెల్లంపల్లి, జూలై 19 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లాలో క్రికెట్ అభివృద్ధి కోసం వచ్చిన నిధులను హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ బాధ్యులు దుర్వినియోగం చేశారని, వేసవి శిబిరం కోసం వచ్చిన నిధులను కూడా దుర్వినియోగం చేశారని మంచిర్యాల పోలీస్ డిప్యూటీ కమిషనర్ భాస్కర్ కు మంచిర్యాల జిల్లా తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ప్రతినిధులు ఫిర్యాదు చేశారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ జిల్లాలో క్రికెట్ అభివృద్ధి కోసం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని, క్రీడాకారులకు క్రీడా సామాగ్రి కానీ, వారికి శిక్షణ కార్యక్రమాలు కానీ జరపడం లేదని తెలిపారు. నిధులను వారి స్వలాభం కోసం వాడుకుంటున్నారని అసోసియేషన్ సభ్యులు ఫిర్యాదులో పేర్కొన్నారు. నిధుల దుర్వినియోగంపై విచారణ జరిపి దోషులపై తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. డిప్యూటీ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు.

## అదనపు కలెక్టర్‌ను కలిసిన బహుజన్ సమాజ్ నాయకులు

**మంచిర్యాల, జూలై 19 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన చంద్రయ్యని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి కాదాసి రవీందర్, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్, ఉపాధ్యక్షులు నాగుల కిరణ్ బాబు, బెల్లంపల్లి అసెంబ్లీ అధ్యక్షుడు దాగం శ్రీనివాస్, మందమర్రి పట్టణ అధ్యక్షులు శంకర్ పాల్గొన్నారు.



## పాఠశాల విద్యార్థులకు వైద్య పరీక్షలు




**మందమర్రి, జూలై 19 (ప్రభాత సమాచారం)**

పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల విద్యార్థులకు పాఠశాల ఆవరణంలో శుక్రవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఆరోగ్య స్థితిని పరిశీలించి, వారికి రక్తంలోని హీమోగ్లోబిన్ స్థాయి, శారీరక బలహీనత తదితర వాటిపై పరీక్షలు నిర్వహించారు. అనంతరం రక్తం తక్కువగా ఉన్న విద్యార్థులను గుర్తించి, వారికి అవసరమైన ఔషధాలు, విటమిన్ టాబ్లెట్లు అందజేశారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జే పురుషోత్తం, సింగరేణి వైద్య సిబ్బంది మాట్లాడుతూ, విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు తోడ్పడేలా ముందస్తు వైద్య జాగ్రత్తలతో కూడినదిగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పిల్లలు ఆరోగ్యం పట్ల సింగరేణి యాజమాన్యం చూపుతున్న చొరవను అభినందిస్తూ, సింగరేణి యాజమాన్యానికి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి, పాఠశాల సిబ్బందికి, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలి





**ఉట్నూర్, జూలై 19 (ప్రభాత సమాచారం)**

ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు క్రీడలతో పాటుగా మెరుగైన విద్యనందించాలని ఐటీడీఏ పీఓ ఖుష్బూ గుప్తా ఉపాధ్యాయులను ఆదేశించారు. శుక్రవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని కేబీ కాంప్లెక్స్‌లో ఆశ్రమ పాఠశాల (క్రీడలు) పీఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న విద్య, వైద్యం, భోజనంపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పిఓ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ప్రతిరోజూ మెనూ ప్రకారం పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలని సూచించారు. సబ్జెక్టుల వారీగా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలన్నారు. వర్షాల నేపథ్యంలో దోమల వలన వ్యాపించే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా, వసతి గృహ పరిసరాలలో వర్షపు నీరు నిలువకుండా నిత్యం పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ప్రతిరోజు వంటగది, స్టోర్ రూమ్, తాగునీరు, మరుగుదొడ్లు శుభ్రంగా ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం విద్యా ర్థులకు నిరంతరం క్రీడలు నిర్వహిస్తు ఉండాలని ఉపాధ్యాయు లకు సూచించారు. ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం తప్పనిసరిగా రావాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమాలలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్టీసీలో మర్యాద దినోత్సవం

**నిర్మల్, జూలై 19 (ప్రభాత సమాచారం)**

ప్రతి నెల 3వ శుక్రవారం ప్రయాణికుల మర్యాద దినోత్సవం శుక్రవారం జరుపుకున్నారు రఅదే విధంగా నిర్మల్ ఆర్టీసీ బస్టాండ్ లో డిపోమేనేజర్ కే పండరి ఆధ్వర్యంలో అసిస్టెంట్ మేనేజర్ దేవాపల బస్సులలో ఎక్కి ప్రయాణికులకు గులాబీ పువ్వు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ప్రయాణికులు ఆర్టీసీ బస్సులోనే ప్రయాణించాలని, ఆర్టీసీలో ప్రయాణం సురక్షితం,సుఖవంతం అని తెలిపారు. ఈ కార్యక్రమములో బస్టాండ్ కంట్రోలర్లు బిబి గౌడ్, టీవి రమణ గజపతి పాల్గొన్నారు.

## బాల్ బ్యాడ్మింటన్ కమిటీ అధ్యక్షుడిగా డాక్టర్ శ్రీనివాస్ ఎన్నిక

**కాగజ్‌నగర్, జూలై 19 (ప్రభాత సమాచారం)**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అధ్యక్షునిగా డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ ఎన్నిక అయ్యారు. శుక్రవారం ఆయను కాగజ్‌నగర్ లో కమిటీ సభ్యులు సన్మానించారు. శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ నెల 22,23,24 తేదీలలో రెబ్బెన మండలం గోలేటిలో జరగబోయే తెలంగాణ ఉమ్మడి పదిజిల్లాల నుంచి బాల బాలికల జట్లు పాల్గొంటారని, టోర్నమెంట్‌ను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బాల్ బ్యాడ్మింటన్ రాష్ట్ర ఒలంపిక్ అసోసియేషన్ అడ్వైజర్ శ్రీనివాస్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీలు హరిలాల్,వెంకటేశ్వర్లు జనరల్ సెక్రెటరీ తిరుపతి , ట్రెజరీ శంకర్ , అనిల్ గౌడ్, చందర్ ,మల్లేష్, వెంకట రామకృష్ణ ,ఈసీ మెంబర్స్ పాల్గొన్నారు.








## 'ఆంధ్రాకింగ్' నుంచి లవ్ సాంగ్..

రామ్ పోతినేని-భాగ్యశ్రీ బోర్సే జంటగా నటిస్తున్న యూత్ ఫుల్ ఎంటర్ టైనర్ 'ఆంధ్రాకింగ్ తాలూకా ' నుంచి ఫస్ట్ సింగిల్ రిలీజ్ చేశారు. 'నువ్వుంటే చాలే'.. అంటూ రొమాంటిక్ మెలోడీగా సాగిన పాట వినసొంపుగా ఉంది. అనిరుధ్ రవిచంద్రన్ వాయిస్ ఎంతో రిఫ్రెషింగ్ గా ఉంది. వివేక్, మెర్విన్ సంగీతం హీరో రామ్ స్వయంగా లిరిక్స్ రాశాడు. ఈ పాటతో రామ్ తనలోని రైటర్ ని పరిచయం చేశాడు. మహేష్ బాబు పి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం ప్రస్తుతం చివరి షెడ్యూల్ షూటింగ్ జరుపుకుంటోంది. సెప్టెంబర్ లేదా అక్టోబర్ లో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు మేకర్స్. ఇందులో రామ్ కన్నడ హీరో ఉపేంద్ర అభిమానిగా కనిపించబోతున్నాడు. హీరో రామ్ ప్రస్తుతం ఒక్క మంచి హిట్ కోసం ఎదురుచూస్తున్నాడు. ఆయన నటించిన గత మూడు చిత్రాలు స్కంద, వారియర్, డబుల్ ఇస్మార్ట్ బాక్స్ వద్ద నిరాశపరిచాయి. దీంతో 'ఆంధ్రాకింగ్' రామ్ కి కీలకం కాబోతుంది. ఇప్పటికే మూవీ నుంచి విడుదలైన గ్లిమ్స్ వీడియోకు మంచి రెస్పాన్స్ వచ్చింది. మళ్ళీ వింటేజ్ రామ్ ని ఈ సినిమాలో చూడబోతున్నట్లుగా అనిపించింది. ఎనర్జిటిక్ వైబ్స్ తో రామ్ క్యారెక్టర్ యూత్ ఫుల్ గా కనిపించింది. ఉపేంద్ర అభిమానిగా రామ్ డైలాగ్స్, సన్నివేశాలు ఆకట్టుకున్నాయి.

## రెడ్ శారీలో మెరిసిపోతూ అందాలతో కాకరేపుతున్న నిధి..



నిధి అగర్వాల్ రెడ్ శారీలో మెరిసిపోతుంది. ఈ ఫొటోలను నెట్టింట షేర్ చేయడంతో ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. రెడ్ శారీ నిధికి బాగా సెట్ అయ్యిందని, క్యూట్‌గా ఉందని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. రెడ్ శారీలో మెరిసిపోతున్న నిధి అగర్వాల్. క్యూట్ లుక్స్‌లో సూపర్‌గా ఉందని కామెంట్లు. ఫొటోలు చూసి ఫ్యాన్స్ ఫిదా. నెట్టింట వైరల్ అవుతున్న ఫొటోలు.

## మళ్లీ కలవనున్న చై-సామ్



నాగ చైతన్య- సమంత జంటగా నటించిన క్లాసిక్ లవ్ స్టోరీ 'ఏ మాయ చేశావే మరోసారి ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈరోజు థియేటర్స్ లో రీరిలీజ్ అయ్యింది. 14 ఏళ్ళు గడిచినా ఈ సినిమా క్రేజ్ ఏమాత్రం తగ్గలేదు. ఇప్పుడు కూడా ఫ్యాన్స్ సినిమాను తెగ ఎంజాయ్ చేస్తున్నారు. అరుపులు, కేకలతో థియేటర్లో రచ్చ రచ్చ చేస్తున్నారు. చాలా కాలం తర్వాత చై సామ్ జంటను మళ్ళీ తెరపై చూడడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది ఫ్యాన్స్ అయితే.. ముఖ్యంగా చై-సామ్ జంటను ప్రేమించేవారు.. వీరిద్దరూ మళ్ళీ కలిస్తే ఎంత బాగుంటుందో అని అనుకునే రేంజ్ కి వెళ్లిపోయారు. కానీ, ఇప్పుడు అది జరిగేది కాదని అందరికీ తెలిసిన విషయమే! ఏదేమైనా ఈ సినిమా రీరిలీజ్ తో చై-సామ్ ని మళ్ళీ ఒకే స్క్రీన్ పై చూసే అవకాశం రావడంతో అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. 'ఏ మాయ చేశావే' చై-సామ్ ఇద్దరి కెరీర్ లో ఒక మైలురాయిగా నిలిచింది. అంతేకాదు ఈ సినిమా షూటింగ్ సమయంలోనే వారిద్దరూ ప్రేమలో పడటం, ఆ తర్వాత వివాహం కూడా చేసుకున్నారు. కానీ, దురదృష్టవశాత్తు కొన్నేళ్ళకు పలు వ్యక్తిగత కారణాల చేత ఈ జంట విడిపోయింది. ఇదిలా ఉంటే.. ప్రస్తుతం నాగ చైతన్య- సమంత ఎవరి లైఫ్ లో వారు బిజీగా ఉన్నారు. 'శుభం' సినిమాతో ప్రొడ్యూసర్ గా ఎంట్రీ ఇచ్చిన సామ్ తొలి మూవీతోనే సూపర్ హిట్ అందుకుంది. యూనిక్ సబ్జెక్ట్ తో వచ్చిన ఈ చిత్రం ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంది. యంగ్ టాలెంట్ ని ఎంకరేజ్ చేయడంతో పాటు కొత్త కథను పరిచయం చేసింది సామ్. మరోవైపు నాగచైతన్య 'తండేల్' సినిమాతో 100 కోట్ల క్లబ్ లో చేరారు.

## మోనికాకి మొత్తం ఇచ్చాను

టాలీవుడ్‌లో మూడు నాలుగు ఏళ్ల పాటు స్టార్ హీరోయిన్‌గా వెలుగు వెలిగిన హీరోయిన్ పూజా హెగ్డే. తక్కువ సమయంలోనే ఎక్కువ సినిమాల్లో, ఎక్కువ మంది స్టార్స్‌తో కలిసి నటించిన ఈ అమ్మడు ఇప్పుడు టాలీవుడ్‌కి కాస్త దూరంగా ఉంటుంది. టాలీవుడ్ నుంచి ఈమెకు ఆశించిన స్థాయిలో పెద్ద సినిమాలు రాకపోవడంతో మొత్తం దృష్టి తమిళ ఇండస్ట్రీపై పెట్టింది. ఈ అమ్మడు రెగ్యులర్‌గా సోషల్ మీడియాలో తన అందమైన ఫొటోలను షేర్ చేస్తూ ఉంటుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఏకంగా 28 మిలియన్‌ల ఫాలోవర్స్‌ను కలిగి ఉన్న పూజా హెగ్డే తన అందమైన ఫోటోలతో ఎప్పటికప్పుడు తన ఫాలోవర్స్‌కి వినోదాన్ని పంచుతూ, అందరి దృష్టిని ఆకర్షిస్తూ ఉంటుంది. తాజాగా ఈ ఫోటోను షేర్ చేసిన పూజా హెగ్డే ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. సూపర్ స్టార్ రజనీకాంత్ నటించిన కూలీ సినిమాలో ఈ అమ్మడు ఐటెం సాంగ్ చేసిన విషయం తెల్సిందే. ఆ పాట చిత్రీకరణ సమయంలో తీసుకున్న ఈ ఫోటోను పూజా హెగ్డే ఇప్పుడు షేర్ చేసింది. మోనికా మోనికా అంటూ సాగే పాటలో రజనీకాంత్‌తో కలిసి పూజా హెగ్డే స్టెప్స్ వేసినట్లు సమాచారం అందుతోంది. గ్లామర్ డాల్‌గా పూజా హెగ్డేను ఈ పాటలో చూడబోతున్నట్లు చెబుతున్నారు. అందమైన పూజా హెగ్డే ఇలా రెడ్ డ్రెస్‌లో మరింత అందంగా కనిపిస్తుంది. ఇంత అందంగా ఇన్‌స్టాలో కనిపిస్తున్న పూజా హెగ్డే.. వెండి తెరపై బిగ్ స్క్రీన్ లో మరింత అందంగా పూజా హెగ్డే కనిపించే అవకాశాలు ఉన్నాయి. ఈ ఫోటోను షేర్ చేసిన పూజా హెగ్డే ఇన్‌స్టాగ్రామ్‌లో... మోనికా మోనికాపై మీకు ఉన్న ప్రేమకు ధన్యవాదాలు, నా కెరీర్ లో అత్యంత కఠినమైన మరియు డిమాండ్ ఉన్న పాటల్లో ఇది ఒకటి. తీవ్రమైన ఉత్కంఠను ఎదుర్కోవటానికి ప్రయత్నిస్తున్నారు. రాబోయే నెలల్లో ఈ పాట దుమ్ము లేపడం ఖాయం అంది. .... డాన్స్ చేస్తున్న సమయంలో తేమ, దుమ్ము, బొబ్బలు, స్పీడ్ డాన్స్ మూమెంట్స్ ఇలా అన్ని విధాలుగా మోనికా మోనికా పాట కోసం కష్టపడ్డట్లుగా చెప్పుకొచ్చింది. నేను మోనికాకు నా బెస్ట్ ఇచ్చాను, పాట కోసం అన్ని విషయాల్లోనూ మొత్తం ఇచ్చాను. ఇది థియేటర్లలో చూడటానికి ఒక బ్లాస్ట్ అవుతుంది, నేను ప్రామిస్ చేస్తున్నాను. ఈ టాస్క్ లో నాకు అండగా నిలిచి, అన్నింటిలో నాకు ఎనర్జీని ఇచ్చిన డ్యాన్సర్లకు స్పెషల్ గా సెల్యూట్ చేస్తున్నాను. పూజా హెగ్డే ఈ ఏడాదిలో ఇప్పటికే దేవ, రెట్రో సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమాలు పెద్దగా ఆడలేదు. దాంతో మరో సినిమాతో అయినా విజయం దక్కుతుందా అని పూజా హెగ్డే ఎదురు చూస్తుంది. కూలీ సినిమాలో శృతి హాసన్ హీరోయిన్‌గా నటిస్తూ ఉండగా, పూజా హెగ్డే ఐటెం సాంగ్ చేసింది. కూలీ సినిమా మాత్రమే కాకుండా పూజా హెగ్డే మరికొన్ని సినిమాల్లోనూ నటిస్తోంది. విజయ్‌తో కలిసి జన నాయగన్ సినిమాలో పూజా హెగ్డే నటిస్తోంది. త్వరలో ఆ సినిమా షూటింగ్ పూర్తి కానుంది. మరో వైపు లారెన్స్ తో కలిసి కాంచన 4 సినిమాను సైతం పూజా హెగ్డే చేస్తోంది. ఈ రెండు సినిమాలు వచ్చే ఏడాదిలో విడుదల కాబోతున్నాయి.

# వివరాలు పోర్టల్‌లో నమోదు చేయాలి

## కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే




**ఆసిఫాబాద్, జూలై 19 (ప్రభాత సమాచారం)**

జిల్లా వ్యాప్తంగా ఆయా గ్రామ పంచాయతీల్లో వివిధ శాఖల ద్వారా 2023-24 ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల పురోగతి వివరాలను పోర్టల్‌లో నమోదు చేయాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టర్ భవన సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యదర్శి లక్ష్మీనారాయణతో కలిసి మిషన్ భగరథ, వ్యవసాయ, పౌర సరఫరాలు, వైద్య ఆరోగ్య, విద్యుత్, హౌసింగ్ శాఖల అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీఓలు 2023-24 ఆర్థిక సంవత్సరంలో వివిధ శాఖల ద్వారా చేపట్టిన కార్యక్రమాల వివరాలను ట్రైనింగ్ మేనేజ్‌మెంట్ పోర్టల్‌లో నమోదు చేసే అంశంపై అందించిన శిక్ష కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పంచాయతీల్లో 2023-24 ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన కార్యక్రమాల వివరాలను క్లుప్తంగా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామపంచాయతీల్లో తెల్లరేషన్ కార్డులు కలిగి ఉన్న కుటుంబాల సంఖ్య, గ్రామ పంచాయతీ పరిధిలో కబ్జా నివాస గృహాల వివరాలు నమోదు చేయాలని చెప్పారు. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్ తెగల ప్రజలపై జరిగిన ఘటనల వివరాలు ఉంటే ప్రస్తుత స్థితిగతులు పొందుపరుచాలని చెప్పారు. గ్రామ పంచాయతీలలో ఆరోగ్య భీమా కలిగిన కుటుంబాల సంఖ్య అందుబాటులో ఉన్న నర్సరీలు, సామాజిక పెన్షన్లు, వృద్ధాప్య, వితంతు, ఒంటరి మహిళ, దివ్యాంగ పెన్షన్ల సంఖ్య, మిషన్ భగరథ ద్వారా తాగునీరు అందుతున్న కుటుంబాల వివరాలు, విద్యుత్ సౌకర్యం కలిగిన ఇళ్ల సంఖ్య ఇతర పూర్తి వివరాలను ట్రైనింగ్ మెనేజ్‌మెంట్ పోర్టల్‌లో నమోదు చేయాలని తెలిపారు. ప్రతి సమాచారాన్ని క్లుప్తంగా నమోదు చేయాలని, పూర్తి వాస్తవిక సమాచారాన్ని సేకరించాలని సూచించారు. కార్యక్రమంలో డీఎల్‌పీవో ఉమర్‌హుస్సేన్, ఎంపీడీఓలు, కార్యదర్శులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు
# ఉచిత శిక్షణ కార్యక్రమం

**మంచిర్యాల, జూలై 19 (ప్రభాత సమాచారం)**

జిల్లాలోని వెనుకబడిన తరగతులకు చెందిన నిరుద్యోగ యువతకు వెనుకబడిన తరగతుల స్టడీ సర్కిల్ ద్వారా గ్రూప్ 1,2,3,4, ఆర్.ఆర్.బి., ఎస్.ఎస్.సి., బ్యాంకింగ్ రిక్రూట్మెంట్ ఫౌండేషన్ కోర్సులలో ఉచిత శిక్షణ అందించేందుకు అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ. పురుషోత్తం, బి.సి. స్టడీ సర్కిల్-ఆదిలాబాద్ సంచాలకులు జి.ప్రవీణ్ కుమార్ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు ఎస్.ఎస్.సి., ఇంటర్మీడియట్, డిగ్రీ ధృవపత్రాలు కలిగి ఉండాలని, కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు (01-01-2025 తరువాత జారీ అయి ఉండాలి), ఆధార్కార్డు కలిగి ఉండాలని, ప్రతి అభ్యర్థికి నెలకు స్టైఫండ్ క్రింద 1 వేయి రూపాయలు (బుక్ ఫండ్ సహా) చెల్లించబడుతుందని, ప్రతి నెల 75శాతం హాజరు ఉండి, గరిష్టంగా 5 నెలలు ఉండాలని తెలిపారు. డిగ్రీలో ఉత్తీర్ణత పొందిన శాతం, రిజర్వేషన్, సదరు స్టడీ సర్కిల్లో ఖాళీల ఆధారంగా ఎంపిక జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం రెగ్యులర్ విద్య ఉన్నవారు, ఇప్పటి వరకు టి.జి. బి.సి. స్టడీ సర్కిల్లో ఉచిత శిక్షణ పొందిన వారు, ఏదైనా ఉద్యోగంలో పని చేస్తున్న వారు అర్హులు కాదని తెలిపారు. అభ్యర్థులు ఆగస్టు 11వ తేదీలోగా ఆన్‌లైన్‌లో www.tgbcstudycircle.cgg.gov.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, అభ్యర్థి తల్లిదండ్రులు వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల వారికి 1 లక్షా 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాల వారికి 2 లక్షల రూపాయల లోపు ఉండాలని, మహిళలకు 33 1/3 శాతం, దివ్యాంగులకు శాతం, బి.సి. వర్గాల కేటాయింపు ఉంటుందని, ఎస్.సి 15 శాతం, ఎస్.టి. 5 శాతం, ఇతరులు (ఈ.బి.సి., అనాథలు) 5 శాతం కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఎంపికైన వారికి ఆగస్టు 25వ తేదీ నుండి 150 రోజుల పాటు శిక్షణ ఉంటుందని తెలిపారు. ఇతర వివరాలకు 08732-221280 నంబర్లో సంప్రదించాలని, ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# అందరి సహకారంతోనే రాష్ట్రంలో గుర్తింపు

**కుభీర్, జూలై 19 (ప్రభాత సమాచారం)**



రైతులకు అపూర్వమైన సేవలు అందించి రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొంది వ్యవసాయ శాఖ మంత్రిచే అవార్డు అందుకున్న తానూర్ మండల కేంద్రంలోని హంగీర్గ సొసైటీ జిల్లాలో ఆదర్శంగా నిలిచిందని మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బాశెట్టి సాగర రాజన్న కొనియాడారు. శుక్రవారం మండల కేంద్రంలోని సొసైటీలో సీఈఓ భూమయ్యతో పాటు సిబ్బంది పాలకవర్గ సభ్యులను ఆయన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులతో కలిసి శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎరువులు అందించడంతో పాటు సకాలంలో వ్యవసాయ రుణాలను అందించడంలో పాలకవర్గ సభ్యులతో పాటు సిఈఓ భూమయ్య సిబ్బంది కృషి ఎంతగానో ఉందన్నారు. వారందరినీ అభినందించి స్వీట్లు తినిపించారు. అవార్డు రావడంతో బాధ్యత మరింత పెరుగుతుందని రైతులకు విస్తృతంగా సేవలందించి వారి మన్ననలను పొందాలని వారు కోరారు.

# హామీల అమలుకు ప్రభుత్వ నిధులు మంజూరు



**నిర్మల్, జూలై 19 (ప్రభాత సమాచారం)**

ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకునేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులను మంజూరు చేస్తున్నట్టు నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం నిర్మల్ మండలంలోని వెంగాపేట్‌లో ఆరోగ్య సబ్ సెంటర్ ను ప్రారంభిం చారు నిర్మల్ రూలర్ మండలంలోని రానాపూర్ నుంచి గంగాపూర్ వరకు రెండున్నర కోట్లతో చేపట్టే బీటీ రోడ్డు అభివృద్ధి పనులను ప్రారంభించారు జీఎన్ఆర్ కాలనీ సందర్శించి వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పి చైర్ పర్సన్స్ వి సత్యానారాయణ గౌడ్ నాయకులు రావుల రామనాథ్ నాయకు లు రాంనాథ్, మాజీ ఉమ్మడి నిర్మల్ మండల పరిషత్ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, జమాల్, మండల అధ్యక్షులు వెంకట్ రెడ్డి, నాయకులు గంగయ్య, భూషణ్, అనిల్, నరేందర్, శ్రావణ్, నర్సారెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మహాలక్ష్మి అమ్మవారి పండుగ

**ఖానాపూర్, జూలై 19 (ప్రభాత సమాచారం)**

ఖానాపూర్ పట్టణంలోని తిమ్మాపూర్ లో శ్రీ మహాలక్ష్మి అమ్మవారి పండుగ ఘనంగా జరిగింది. ఆషాడ మాసం శుక్రవారం సందర్భంగా తిమ్మాపూర్ వీడీసీ ఆధ్వర్యంలో శ్రీ మహాలక్ష్మి అమ్మ విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కావలి సంతోష్, విడిసి చైర్మన్ అధ్యక్షులు రాజన్న, కారింగుల రాములు, బక్కశెట్టి లక్ష్మణ్, కరిపే శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ నీరు
# సక్రమంగా సరఫరా చేయాలి



**బెల్లంపల్లి, జూలై 19 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి పట్టణ ప్రజలకు మిషన్ భగీరథ నీరు సక్రమంగా సరఫరా చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ మున్సిపల్ అధికారులను శుక్రవారం ఆదేశించారు. మున్సి పాలిటీలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించారు. అమృత్ పథకంలో కొనసాగుతున్న నీటి ట్యాంక్ నిర్మాణాలను పరిశించారు. అనంతరం అధికారులకు సలహాలు ఇచ్చారు.

# వ్యక్తి గత శుభ్రత పాటించాలి

**నిర్మల్, జూలై 19 (ప్రభాత సమాచారం)**

వ్యక్తిగత పరిసరాల శుభ్రతను ప్రతి ఒక్కరు బాధ్యతగా పాటించాలని తాజా మాజీ కౌన్సిలర్ ఎడిపల్లి నరేందర్ సూచించారు. శుక్రవారం డ్రై డే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా వర్షాకాలంలో ప్రభలే వ్యాధుల పట్ల ప్రజలలో ముందస్తు జాగ్రత్తలపై అవగాహన ప్రతి వారంలో కనీసం రెండుసార్లు తమ ఇండ్లను పరిసరాలను బాధ్యతగా శుభ్రం చేసుకోవాలన్నారు. ఇందులో ఆశ కార్యకర్త సరస్వతి, ఐకెపి ఆర్పి ప్రమీల స్థానికులు ఉన్నారు.



# బొగ్గు ఉత్పత్తికి ఆటంకం లేకుండా చూడాలి

## సింగరేణి ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు

**మందమర్రి, జూలై 19 (ప్రభాత సమాచారం)**

వర్షాకాలంలో బొగ్గు ఉత్పత్తికి ఆటంకం లేకుండా తగిన చర్యలు తీసుకోని రఘుపతి మెరుగుపరచాలని సింగరేణి ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు సూచించారు. శుక్రవారం ఆయన ఏరియా జీఎం జి దేవేందర్ తో కలిసి కేకే ఓసిపి గనిని సందర్శించారు. ఈ సందర్భంగా ఓసిపి వ్యూ పాయింట్ నుండి ఓసిపి పని ప్రదేశాలను పరిశీలించడం తో పాటు ఉత్పత్తి, ఉత్పాదకత పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓసిపి వ్యూ పాయింట్ సమీపంలో మొక్కలు నాటారు. అనంతరం ఓసిపి క్వారీలో పని ప్రదేశాలను పరిశీలించి, సంబంధిత అధికారులకు పలు సలహాలు సూచనలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ అంకితభావంతో పని చేసినప్పుడే నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవడం మార్గం సులువుతుందని తెలిపారు. అదేవిధంగా ఓసిపి లో నిర్మిస్తున్న పిఓబి ప్లాంట్ ను సందర్శించి, పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. కేకే 1 రైల్వే సైడ్, కేకే ఓసి ఆర్ అండ్ ఆర్ ప్రాజెక్ట్ ను సందర్శించారు. అనంతరం ఏరియాలోని అన్ని గనుల మేనేజర్లు, అన్ని విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.



# ఆదివాసీల అభివృద్ధిలో కాంగ్రెస్ అలసత్వం

## బీజేపీ ఎంపీ నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్ ధ్వజం



**ఆదిలాబాద్,జూలై 19 (ప్రభాత సమాచారం)**

ఆదివాసీల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని బీజేపీ ఎంపీ నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేర్కొన్నారు. జిల్లాలోని జైన థ్, బేల, సాత్నాల మండలాల్లో ప్రధాన మం త్రి జన్‌మన్ నిధుల నుంచి మల్టీపర్పస్ సెంట ర్‌ల నిర్మాణానికి వారు శుక్రవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మె ల్యే మాట్లాడుతూ.. పివిటిజీలు కొలం ఆదివాసులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ప్రధా నమంత్రి జన్ మన్ పథకంపై అవగాహన కల్పించినట్లు పేర్కొన్నారు. పివిటిజీల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేస్తున్నప్పటికీ స్థానిక కాంగ్రెస్ ప్రభుత్వం అలసత్వం చేస్తున్నందుకు కొంత ఇబ్బందిగా మారిందన్నారు. ప్రధాన మంత్రి సడక్ యోజన కింద పివిటిజి గ్రామాలకు 66 కోట్ల రూపాయలతో 23 రోడ్లు మంజూరు కావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సుభాష్, మహేష్, రాము, మహేందర్, అశోక్, విజయ్, సన్నీ, కరుణాకర్ రెడ్డి, రత్నాకర్ రెడ్డి, ముకుందరావు, రమేష్, దేవన్న, పలువురు ఆదివాసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు



### ప్రధాన రహదారులపై
## నిండిన మట్టి తొలగింపు

**నిర్మల్, జూలై 19 (ప్రభాత సమాచారం)**

నిర్మల్‌లోని పలు ప్రధాన రహదారులలో డివైడర్లకు అనుకొని నిండిపోయిన మట్టిని మున్సిపల్ సిబ్బంది తొలగించారు. శుక్రవారం సాయంత్రం మంచిర్యాల, ఈద్గాం, మౌలానా ఆజాద్, అంబేద్కర్, వివేకానంద చౌరస్తాలతో ప్రొఫెసర్ జయశంకర్ జంక్షన్ బాగాలో శుభ్రత పనులను చేపట్టారు. రహదారిపై మట్టి నిండి పోవడంతో వస్తున్న వర్షాలకు వాహనాలు జారి ప్రమా దాలు జరుగుతున్నాయని దీంతో తొలగించడం జరిగిందని కమిషనర్ జగదీశ్వర్ గౌడ్ తెలిపారు.

### సందల్ వేడుకల్లో పాల్గొన్న
## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



**కాగజ్‌నగర్, జూలై 19 (ప్రభాత సమాచారం)**

కాగజ్‌నగర్ సర్సిల్క్ కాలనీలో శుక్రవారం జరిగిన సంప్రదాయ సందల్ వేడుకల్లో బీఆర్ఎస్ రాష్ట్ర నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మతసామరస్యం, ఐక్యతపై మాట్లాడిన ఆయన, కాలనీ కల్యాణానికి మౌలిక సదుపాయాల సమస్యలు తెలుసుకొని పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## అన్నబావు సాటే వర్ధంతి



**జైనూర్, జూలై 19 (ప్రభాత సమాచారం)**

జైనూర్ మండల కేంద్రంలోని గణేష్ నగర్ కాలనిలో అన్నబావు సాటే జయంతి ఘనంగా జరుగున్నారు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ అన్నబావు సాటే ఆశయాలకు అనుగుణంగా ఆయన అడుగు జాడల్లో నడవాలని పిలుపునిచ్చారు.

## ఆత్మహత్యకు యత్నించిన వ్యక్తిపై కేసు

**ఆదిలాబాద్, జూలై 19 (ప్రభాత సమాచారం)**

పట్టణంలోని వడ్డెర కాలనీకి చెందిన పాత నేరస్తుడైన టెంపు సురేశ్ పలు కేసుల్లో శుక్రవారం కోర్టుకు హాజరయ్యాడు. ఈక్రమంలో ఒంటిపై పెట్రోల్ పోసు కుని ఆత్మహత్యాయత్నానికి యత్నించాడు. దీంతో టూటౌన్ సీఐ కరుణకర్ రావు అతనిపై కేసు నమోదు చేశారు.

## ఐదుగురి బైండోవర్

**దండేపల్లి, జూలై 19 (ప్రభాత సమాచారం)**

మండలంలోని లింగాపూర్ బీట్ అటవీ భూముల్లో చెట్ల పొదలు తొలగించి, కేసులు నమోదైన ఐదుగురు గిరి జన మహిళల ను అటవీశాఖ అధికారులు శుక్రవారం అదుపులోకి తీసుకున్నారు. వారిని తహసీల్దార్ రోహిత్ దేశ్ పాండే ఎదుట బైండోవర్ చేశారు.

## వనమహోత్సవాన్ని విజయవంతం చేయాలి



**ఆదిలాబాద్, జూలై 19 (ప్రభాత సమాచారం)**

పచ్చదనం పెంపొందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వన మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డీఆర్డీవో రాథోడ్ రవీందర్ అన్నారు. జిల్లాలోని ఏపీవోలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లతో శుక్రవారం స్థానిక టీటీడీసీ సమావేశ మందిరంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మండలాల వారీగా నిర్దేశించిన లక్ష్యాల మేరకు మొక్కలు నాటేలా శ్రద్ధ వహించా లన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులకు హాజరయ్యే కూలీలకు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకం కింద బీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. దీనిపై కూలీలకు అవగాహ న కల్పించాలన్నారు. ఇందులో ఏపీడీలు కుటుంబరావు, కృష్ణారావు, విజిలెన్స్ అధికారి కృష్ణారావు, ఏవో గంగాధర్ పాల్గొన్నారు.

## రోడ్డు కోసం భీంనాయక్ తండా గ్రామస్తుల ధర్నా

**ఆసిఫాబాద్, జూలై 19 (ప్రభాత సమాచారం)**



రోడ్డు వేయాలని డిమాండ్ చేస్తూ సి ర్పూర్ (యు) మండలంలోని భీం నాయక్ తండ గ్రామస్తులు శుక్రవారం ఉదయం రోడ్డుపై బైఠాయించి ధర్నా చేపట్టారు. మూడు ఏడేళ్లుగా రోడ్డు కోసం కలెక్టరేట్ ఎదుట పలు మార్లు ఆందోళన చేపట్టిన ఏ అధికారి కానీ. ప్రజాప్రతిని ధులు స్పందించిన పాపాన పోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్డు బాగాలేక అత్యవసర సమయంలో గ్రామానికి అంబులెన్స్ రాకుండా ఉందని.. తాము తీవ్ర అవస్థలు పడు తున్నామని వాపోయారు. గ్రామానికి రోడ్డుతో పాటు అవస రమైన మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలను బహిష్కరిస్తా మని హెచ్చరించారు. అప్పుడు కలెక్టర్ వచ్చి చెప్పిన ఎన్నికల్లో పాల్గొనేది లేదని చెప్పుకొచ్చారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**మందమర్రి, జూలై 19 (ప్రభాత సమాచారం)**

ప్రతి ఒక్కరు తమ ఇంటితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పట్టణ మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజ లింగు అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని రామ కృష్ణాపూర్(వి)లో మున్సిపల్ సిబ్బంది చేపట్టిన పిచ్చి మొక్కలను తొలగింపూ కాలువల్లో పేరుకుపోయిన చెత్తను శుభ్రం చేయడం వంటి పారిశుద్ధ్య పనులను ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ రాజలింగు మాట్లాడుతూ, సీజనల్ వ్యాధులు పెరిగే అవకాశం ఉన్న ఈ వర్ష కాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇంటి చుట్టుపక్కల నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, రోడ్లపై చెత్త వేయకుండా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.వినూత్న శుభ్రత కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.



### ట్రిపుల్ ఐటీలో ముగిసిన
## రెండోవిడత కౌన్సెలింగ్

**ముథోల్, జూలై 19 (ప్రభాత సమాచారం)**

ఆర్జీయూకేటీ బాసర, మహబూబ్‌నగర్ కేంద్రాల్లో రెండో విడత కౌన్సెలింగ్ ముగిసింది. 218 సీట్ల గాను 178 మంది హాజరయ్యారు. పీహెచ్‌సీ, క్యాప్ కోటా విద్యార్థుల కౌన్సెలింగ్ నిర్వహించారు. శనివారం గ్లోబల్ విద్యార్థుల ధ్రువీకరణ పత్రాలు పరిశీలించినట్లు అధికారులు తెలిపారు. కౌన్సిలింగ్ ప్రక్రియను వీసీ ప్రొఫెసర్ గోవర్ధన్, ఓఎస్డీ ప్రొఫెసర్ మురళీదర్శన్ పర్యవేక్షించారు. కన్వీనర్, కో-కన్వీనర్లు,అధికారులు పాల్గొన్నారు.

**ఆర్జీయూకేటీలో యువ వేదిక...**

వీ హబ్ తెలంగాణ ఆధ్వర్యంలో ఈ సేల్ ఆర్జీయూకేటీ సమన్వయంతో బాసర ట్రిపుల్‌ఐటీలో శుక్రవారం యువవేదిక నిర్వహించారు. వీసీ ప్రొఫెసర్ గోవర్ధన్ మాట్లాడుతూ.. యువవేదిక గ్రామీణ విద్యార్థులకు జాతీయస్థాయికి నడిపించే ఆవిష్కరణ వేదిక అని పేర్కొన్నారు. ఓఎస్డీ ప్రొఫెసర్ మురళీదర్శన్ 'ఇది మెంటార్షిప్, స్టార్టప్ మద్దతుకు ఉత్తమ ప్రారంభం' అని తెలిపారు. వీ హబ్ ప్రతినిధులు జాహిద్ అక్తర్షిక్, ఉహా సజ్జా, తబ్దార్ అలీ తజ్, రేఖా మేఘన, సౌమ్యశ్రీ విద్యార్థులకు ప్రేరణ కలిగించే సెషన్లు, డిజైన్ థింకింగ్ వర్క్‌షాప్‌లు నిర్వహించారు. ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ రాకేశ్రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా 300s పైగా విద్యార్థులు ఆవిష్కరణ, నాయకత్వం, వ్యవస్థాపకతలో ప్రాథమిక అవగాహన పొందారు.

### బాసర గోదావరి వద్ద
## ఇద్దరి ఆత్మహత్యాయత్నం

**ముథోల్, జూలై 19 (ప్రభాత సమాచారం)**

బాసర గోదావరి నది మొదటి ఘాట్ వద్ద ఆత్మహత్యాయత్నం చేసిన వ్యక్తిని స్థానిక పోలీసు లు కాపాడారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకా రం.. నిజామాబాద్ జిల్లా పులాంగ్ పట్టి గల్లీ ప్రాం తానికి చెందిన ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగి మామిడాల సాయిబాబా శుక్రవారం గోదావరి నది వద్ద ఆత్మహ త్యాయత్నానికి యత్నించగా కానిస్టేబుల్ మోహన్ సింగ్, హెూంగార్డు గణేశ్ అడ్డుకున్నారు. అతడిని స్థా నిక పోలీస్ స్టేషన్‌కు తీసుకువెళ్లి కుటుంబ సభ్యులను పిలిపించి అప్పగించారు. కాగా, అంతకుముందే ఓ వృద్ధుడు గోదావరిలో దూకగా గంగపుత్ర సంఘం మహిళలు కాపాడారు. ఇద్దరిని కాపాడిన గంగ పుత్ర మహిళలు, కానిస్టేబుల్ మోహన్ సింగ్, హోంగార్డ్ గణేష్‌ను అభినందించారు.



## విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా
# అన్ని సౌకర్యాలు కల్పించాలి

- విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి
- భోజనానికి తాజా కూరగాయలు వాడాలి..
- పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలి
- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**బెల్లంపల్లి, జూలై 19 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలోని కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయం, తెలంగాణ ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాల, బాలుర జూనియర్ కళాశాల (ఇ/మీ) లను మండల పరిషత్ అభివృద్ధి అధికారి మహేందర్, జాడి పోచయ్య లతో కలిసి సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, త్రాగునీరు, వంటశాల, భోజనశాల, వసతి గృహంలో వసతులు, పడకలు, మూత్రశాలలు, గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు సకల సౌకర్యాలను కల్పించడం జరిగిందని తెలిపారు. ప్రతి పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహరీగోడ, వంటశాల ఇతర అన్ని మౌళిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పౌష్టికాహారాన్ని అందించాలని, ఆహారం తయారీ సమయంలో నిబంధనలు పాటించాలని, తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వర్షాకాలం కావడంతో పాఠశాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించాలని, బడి బయట పిల్లలు, మధ్య బడి మానివేసిన పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులతో మాట్లాడి తిరిగి పాఠశాలకు వచ్చే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. 6, 7 తరగతుల విద్యార్థులతో మాట్లాడి వారి పఠనా సామర్థ్యాలను పరిశీలించారు. పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాలు, అందిస్తున్న పోషక ఆహారంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. నూతనంగా నిర్మిస్తున్న భవన నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో నాణ్యమైన విద్యాబోధన అందించాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సత్వరమే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అమృత్ 2.0 పథకంలో భాగంగా కొనసాగుతున్న నీటి ట్యాంక్ నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. మిషన్ భగీరథతో పాటు అమృత్ 2.0 పథకం క్రింద నివాసాలకు తాగునీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించి మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించారు.

# పాఠశాలను తనిఖీ చేసి.. పాఠాలు బోధించి



### సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి - అదనపు కలెక్టర్ దీపక్ తివారీ

**జైనూర్, జూలై 19 (ప్రభాత సమాచారం)**

మండంలోని పవర్‌గూడలోని ప్రాథమిక పాఠశాలను శుక్రవారం అదనపు కలెక్టర్ దీపక్ తివారీ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పాఠాలు బోధించారు. ప్రశ్నలు అడగి సమాధానాలు రాబాట్టారు. మండల కేంద్రంలోని 30 పడకల ఆసుపత్రిని ఆయన శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓపీ, శస్త్రచికిత్సల గది, మందుల నిల్వలను పరిశీలించారు. చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించారు. వారి ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో వ్యాధులు ప్రబలే ఆవకాశాలు ఎక్కువగా ఉంటాయని చెప్పారు. పరిసరాల శుభ్రత గ్రామాల్లో పాటించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దోమల నివారణకు ఫాగింగ్ స్ప్రే చేయాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. చిన్నారులు, గర్భిణులకు మెనూ ప్రకారం భోజన అందించాలని రక్తహీనత ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మండలంలోని భుషిమెట్ట గ్రామాన్ని సందర్శించి సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో సమస్యలు లేకుండా చూడాలని ఎంపీడీవో సుధాకర్‌రెడ్డిని ఆదేశించారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ కుడిమెత విశ్వనాథ్, ఆసుపత్రి డీసీహెచ్‌ఎస్ చెన్న కేశవ్‌రావ్, సూపరింటెండెంట్ డాక్టర్ అశోక్, వైద్యాధికారులు అరవింద్,మురళి, ఉదయ్, ఎంపీడీవో సుధాకర్‌రెడ్డి, ఎంపీవో మోహన్, ఎంఈవో మధుకర్, నాయకుడు మేస్రాం అంబాజీ, గ్రామ కార్యదర్శి ఆనంద్, మహేష్, కిరణ్ తదితరులు ఉన్నారు.




## కృషి విజ్ఞాన కేంద్రం, ప్రోగ్రామ్
# కో-ఆర్డినేటర్‌గా ప్రసూన

**బెల్లంపల్లి, జూలై 19 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి కృషి విజ్ఞాన కేంద్రం, ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్‌గా డా.ఎం.ప్రసూన శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన కె.వి.కె ప్రోగ్రాం కో ఆర్డినేటర్ శివకృష్ణ పదోన్నతిపై బదిలీ అయ్యారు. ఈ స్థానంలో పలు ప్రాంతాల్లో పనిచేసిన ప్రసూన బెల్లంపల్లి కేవీ కేకు వదిలయ్యారు. ఇంతకుముందు హైదరాబాద్ లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర విశ్వవిద్యాలయ పరిధిలోని కాలేజ్ ఆఫ్ కమ్యూనిటీ సైన్స్, హైదరాబాద్ విస్తరణ విభాగపు ఆచార్యులుగా, కృషి విజ్ఞాన కేంద్రం, రస్థకుంటుబాయి, విజయనగరంలో శాస్త్రవేత్తగా, ఏరువాక కేంద్రం, రంగారెడ్డిలో, వ్యవసాయ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ వ్యవసాయ సమాచార కేంద్రంలో సీనియర్ శాస్త్రవేత్తగా ప్రజా సంబంధాల శాఖ అధికారిగా, వ్యవసాయ విద్యా సంస్థలో ఆచార్యులుగా ప్రసూన విధులు నిర్వర్తించారు. ఈ సందర్భంగా డా.ప్రసూన మాట్లాడుతూ, రైతుల ఆదాయం రెట్టింపు కావాలంటే నూతన వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించాలని, మంచిర్యాల, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాల రైతులు సమగ్ర వ్యవసాయ విధానాన్ని అవలంభించాలని తెలిపారు. సమగ్ర పంటల యాజమాన్యం, సమగ్ర ఎరువుల యాజమా న్యం, సస్యరక్షణ, సమగ్ర నీటి యాజమాన్య పద్ధతులను పాటించడంతో పాటు గృహ విజ్ఞాన సంబంధిత సాంకేతికతను ముఖ్యంగా మహిళా రైతులకు మరింత చేరువ చేసేలా ప్రణాళికతో ముందుకు సాగుతామని తెలిపారు. ఎప్పుడైనా తమ సలహాల కోసం బెల్లంపల్లి కృషి విజ్ఞాన కేంద్రంలో అందుబాటులో ఉండే వ్యవసాయ శాస్త్రవేత్తలను సంప్రదించాలని ఈ సందర్భంగా రైతులకు ఆమె సూచించారు.

## కడెం ప్రాజెక్టులో దూకి
# యువకుడి ఆత్మహత్య

**కడెం, జూలై 19 (ప్రభాత సమాచారం)**

కడెం మండలంలోని అంబర్ పేట్ గ్రామానికి చెందిన పుట్టపాక రాజు అనే యువకుడు (24) ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గురువారం అర్ధరాత్రి కడెం ప్రాజెక్టులో దూకి ఆత్మహత్య చేసుకుంటున్నట్లు తన కుటుంబ సభ్యులకు ఫోన్ మెసేజ్ ద్వారా చెప్పి అనంతరం ప్రాజెక్టులో దూకాడని కుటుంబ సభ్యులు తెలిపారు. సమాచారం అందుకున్న స్థానికులు శుక్రవారం ఉదయం రాజు మృతదేహాన్ని బయటకు తీశారు. మృతదేహం వద్దకు చేరుకున్న కుటుంబ సభ్యులు కన్నీటిపర్యంతమయ్యారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## మాదకద్రవ్యాలకు
# దూరంగా ఉండాలి

**కెరమెరి, జూలై 19 (ప్రభాత సమాచారం)**



యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఏఎస్పీ చిత్తరంజన్ అన్నారు. మండలంలోని హట్టి ఆశ్రమ ఉన్నత పాఠశాల ఆవరణలో జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఆదేశాల మేరకు కెరమెరి పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండల స్థాయి వాలీబాల్ పోటీలను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని చెప్పారు. ఆరోగ్యవంతమైన జీవనశైలి పాటించాలన్నారు. విద్యార్థులు క్రమ శిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. గంజాయి మొక్కలు పెంచడం, సరఫరా చేయడం, నిలువ చేయడం, అమ్మడం లాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొనేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐ సత్యనా రాయణ, ఎస్సై మధుకర్, ఎంఈవో ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. రెబ్బెన మండలంలో యువత పెడదారి పట్టకుండా లక్ష్యాలతో ముందుకు సాగాలని ఏఎస్పీ చిత్తరంజన్ తెలిపారు. ఏఎస్పీ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ కాంతిలాల్ ఆదేశాల మేరకు ఈ పోటీలను ప్రారంభించామని చెప్పారు.

## శాంతి భద్రతలకు విఘాతం
# కలిగిస్తే చర్యలు తప్పవు

**కోటపల్లి, జూలై 19 (ప్రభాత సమాచారం)**

కోటపల్లి, నీల్వాయి పోలీస్ స్టేషన్లో పరిధిలో ఎవరైనా చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడిన, ఉద్దేశ్య పూర్వకంగా శాంతి భద్రతలకు విఘాతం కల్గించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పని కోటపల్లి సిఐ బన్సీలాల్ హెచ్చరించారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ... అక్రమ ఇసుక రవాణా, పిడిఎస్ రైస్ రవాణా, గుడుంబా రవాణా చేయడం, గంజాయి అమ్మకం, సేవించడం వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా పీడీ యాక్ట్ కేసులు కూడా నమోదు చేస్తామన్నారు. చట్టాన్ని అతిక్రమించి గొడవలకు పాల్పడడం, ఉదేశ్య పూర్వకంగా శాంతి భద్రతలకు విఘాతం కల్గించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడమేగాక, అటువంటి ప్రవర్తన కలిగిన వారిపై రౌడీ షీట్స్ ఓపెన్ చేస్తామన్నారు. ప్రతి ఒక్కరు చట్టానికి లోబడి ఉండాలన్నారు.



# ప్రతీ ఒక్కరూ పక్షులను సంరక్షించాలి





**లక్షెట్టిపేట, జూలై 19 (ప్రభాత సమాచారం)**

ప్రతీ ఒక్కరూ పక్షులను సంరక్షిం చాలని మహారాష్ట్ర యావత్‌మాల్‌కు చెందిన వైల్డ్‌లైఫ్ వార్డెన్ డాక్టర్ రంజాన్ విరానీ అన్నారు. లక్షెట్టిపేట అటవీ రేంజ్ ఆధ్వ ర్యంలో మండలంలోని వెంకట్రావుపేట గ్రామ చెరువు లో శుక్రవారం పక్షుల వీక్షణ కార్యక్రమం ని ర్వహిం చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పక్షుల వైవిద్యం, వాటి ఆవాసాలను పెంపొందించడం కోసం

### వైల్డ్‌లైఫ్ వార్డెన్ డాక్టర్ రంజాన్‌విరానీ

ప్రజలకు అవగాహన కల్పిస్తా మని అందులో భాగంగా వెంకట్రావుపేట గ్రామంలో ఇటీవల వివిధ రకా ల పక్షులను గుర్తించామన్నారు. ఈచెరువును కమ్యూనిటీ కంజర్వేషన్ వెట్ ల్యాండ్‌గా నామినేట్ చేయాలని పరి గణిస్తామన్నారు. కాలానుగణ వైవిద్యా లను ట్రాక్ చే యడం కోసం పర్యావరణ వ్యవస్థ ఆరోగ్యాన్ని అంచనా వే యడం కోసం అధికారులు పర్యవేక్షిస్తారన్నారు. అం తే కాకుండా అక్రమంగా చెరువుల్లో చేపలు పట్టి పక్షుల కు హాని కల్పించకూడదని చెరువు వాటాదారులకు అవగాహన కల్పించాలన్నారు. పక్షులను వేటాడితే కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో లక్షెట్టిపేట అటవీ క్షేత్ర అధికారి అత్తె సుభాష్, సెక్షన్ ఆఫీసర్ అల్తాఫ్ హుస్సేన్, ఎఫ్‌బీవోలు రాజశేఖర్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# ఏసీబీకి పట్టుబడ్డ కార్మిక శాఖ అధికారులు

- రెండు చోట్ల ఏకకాలంలో ఏసీబీ దాడులు..
- రెడ్ హ్యాండెడ్‌గా బుక్కైన ఇద్దరు అధికారులు
- మంచిర్యాలలో ఒకరు.. బెల్లంపల్లిలో మరొకరు
- బాధితుల నుంచి లంచం తీసుకుంటుండగా దాడి చేసి పట్టుకున్న ఏసీబీ అధికారులు..





**మంచిర్యాల/ బెల్లంపల్లి,జూలై 19 (ప్రభాత సమాచారం)**

కొందరు ప్రభుత్వ ఉద్యోగులు లంచం కోసం ఎంతకైనా సిద్ధమవుతున్నారు. ఏ మాత్రం మానవత్వం కూడా లేకుం డా చివరికి మృతి చెందిన వారి కుటుంబానికి రావాల్సిన బీమా సొమ్ము చెల్లించేం దుకు కూడా లంచం డిమాండ్ చేస్తున్నారు. కానీ చివరికి ఏసీబీకి పట్టుబడుతున్నారు. మంచిర్యాల, బెల్లంపల్లిలో కార్మిక శాఖ అధికారులపై ఏసీబీ అధికారులు శుక్రవారం దాడులు నిర్వహించారు. బాధితుల నుంచి లంచం తీసుకుంటుండగా ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. మంచిర్యాల అసిస్టెంట్ లెబర్ ఆఫీసర్ (కాగజ్‌నగర్ ఇన్‌చార్జి) కాటం రాంమోహన్ రూ. 50వేలు లంచం తీసుకుంటూ శుక్రవారం ఏసీబీ అధికారులకు చిక్కాడు. ఏసీబీ డీఎస్పీ మధు తెలిపిన వివరాల ప్రకారం ఫిర్యాదుదారుడి సోదరుడు భవన నిర్మాణ రంగంలో కార్మికుడిగా పని చేస్తూ కొద్ది రోజుల క్రితం మృతి చెందాడు. లెబర్ ఇన్సూరెన్స్ ద్వారా ప్రమాద బీమా మొత్తం రూ. 6.30 లక్షలు మృతుడి కుటుంబానికి రావాల్సి ఉంది. ఆ డబ్బుల కోసం మంచిర్యాల అసిస్టెంట్ లెబర్ ఆఫీసర్ రాంమోహన్‌ను బాధితులు సంప్రదిస్తే ఆయన రూ. లక్షా 50 వేలు లంచం డిమాండ్ చేసాడు. తమ వద్ద అన్ని డబ్బులు లేదని చెప్పడంతో చివరకు 50వేలకు ఒప్పందం చేసుకున్నారు. అనంతరం బాధితులు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. అధికారుల సూచనల మేరకు శుక్రవారం మంచిర్యాలలో అధికారి రాంమోహన్ ఇంట్లో రూ. 50 వేలు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. రాంమోహన్‌ను అరెస్టు చేసి కరీంనగర్ ఏసీబీ కోర్టులో హాజరు పర్చనున్నట్లు తెలిపారు.

**బెల్లంపల్లిలో రూ. 30వేలు తీసుకుంటుండగా...**

మంచిర్యాల జిల్లాలోని బెల్లంపల్లి సహాయ కార్మిక అధికారి కార్యాలయంపై శు క్రవారం ఏసీబీ అధికారులు దాడి చేశారు. లంచం తీసుకుంటుండగా సహాయ కార్మిక అధికారితో పాటు అసిస్టెంట్‌ను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వరంగల్ ఏసీబీ డీఎస్పీ సాంబయ్య తెలిపిన వివరాల ప్రకారం బెల్లంపల్లి పట్టణానికి చెందిన నరాల శంకర్ బిల్డింగ్ లేబర్ వర్కర్‌గా పని చేసేవాడు. గత సంవత్సరం ఏప్రిల్‌లో అనారోగ్యంతో ఆయన మృతి చెందాడు. మృతుడికి లేబర్‌కార్డు ఉండడంతో ప్రభుత్వం నుంచి రూ.లక్షా30వేల బీమా డబ్బులు రావాల్సి ఉంది. ఆడబ్బుల కోసం మృతుడి భార్య లేబర్ కార్యాలయంలో విధులు నిర్వహించే సహాయ కార్మిక అధికారి సుకన్యను సంప్రదించింది. దీనికి ఆమె రూ.40వేల డబ్బులు డిమాండ్ చేసింది. దీంతో బాధితురాలు ఈ నెల 8న మంచిర్యాల ఏసీబీ కార్యాలయానికి వచ్చి ఈ విషయంపై ఫిర్యాదు చేసింది. ఏసీబీ అధికారుల సూచనల మేరకు శుక్రవారం బాధితురాలు లేబర్ కార్యాలయానికి వెళ్లి 30వేల నగదు తీసుకొచ్చానని సుకన్యకు తెలిపింది. దీంతో ఆమె అసిస్టెంట్ రాజేశ్వరిని పిలిచి డబ్బులు తీసుకోవాలని సూచించింది. బాధితురాలు అసిస్టెంట్ రాజేశ్వరికి లంచం డబ్బులు ఇస్తుండగా ఏసీబీ అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. ఇద్దరినీ కస్టడీలోకి తీసుకొని శనివారం కోర్టులో హాజరు పరుస్తున్నామన్నారు.

విలేకరులు కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ప్రభాత సమాచారం తెలుగు దినపత్రికకు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పని చేయుటకు జిల్లాల వారిగా సాఫ్ట్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలు, మండలాల వారిగా విలేకరులు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY



## విద్యార్థుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు

**రెబ్బెన, జూలై 19 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే తెలిపారు. వసతి గృహంలో కలెక్టర్ నిద్ర కార్యక్ర మంలో భాగంగా గురువారం గిరిజన ఆశ్రమ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో కలిసి వసతి గృహంలో నిద్రించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు, కల్పిస్తున్న సౌకర్యాలు ప్రత్యక్షంగా తెలుసుకు నేందుకు కలెక్టర్ నిద్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. జిల్లాలో గురుకులాలు, ఆశ్రమ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు, జిల్లా అధి కారులు, ప్రత్యేక అధికారులు నెలలో ఒక రోజు విద్యార్థులతో కలిసి నిద్రిం చాలని సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.




## క్రీడల అభివృద్ధికి కృషి

### నిర్మల్ లో రాష్ట్రస్థాయి బ్యాట్మెంటన్ పోటీలు ప్రారంభం

**నిర్మల్, జూలై 19 (ప్రభాత సమాచారం)**

దేశంలో క్రీడల అభ్యున్నతికి మోదీ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుందని క్రీడాకారులకు అన్ని విధాల ప్రో త్సాహం అందిస్తామని అదిలాబాద్ ఎంపీ నగేష్, నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని కొండాపూర్ స్పోర్ట్స్ అకాడమీ మైదానంలో శుక్రవారం రాష్ట్ర స్థాయి అండర్ 19 బ్యాడ్మింటన్ పోటీలను వారు ప్రారంభించారు. ఈ పోటీలకు 31 జిల్లాల నుంచి క్రీడాకారులు రాగా మొదటి రోజు పోటీలను ప్రారంభించి మాట్లాడారు. క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీలో రాణించి జాతీయాన్ని ఒలింపిక్స్ స్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆకాం క్షించారు. బ్యాడ్మింటన్ పోటీలు నిర్మల్‌లో నిర్వహించడం ఎంతో సంతో షంగా ఉందన్నారు. క్రీడలకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు నిర్వాకులు ముఖేష్‌గౌడ్ సుధాకర్ తెలిపారు. బిజెపి నాయకులు సత్య నారాయణగౌడ్ పార్టీ జిల్లా అ ధ్యక్షుడు ప్రీతిష్ రాథోడ్. జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి శ్రీకాంత్ రెడ్డి. క్రీడాకారులు పీటీలు పాల్గొన్నారు.

### బైక్‌ను ఢీకొట్టిన ఇసుక ట్రాక్టర్

## పెద్దపల్లి ఏసీపీ తండ్రి మృతి

**మంచిర్యాల, జూలై 19 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా కేంద్రంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ తండ్రి గజ్జి ఐలయ్య మృతి చెందాడు. ఈ ప్రమాదంలో ఇసుక ట్రాక్టర్ ఢీకొట్టడంతో అక్కడక్కడే మృతి చెందారు. పట్టణంలోని పాత మంచిర్యాల రాళ్లవాగు బ్రిడ్జి సమీపంలో ద్విచక్ర వాహనాన్ని ఇసుక ట్రాక్టర్ ఢీకొన్న ప్రమాదంలో పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ తండ్రి గజ్జి ఐలయ్య యాదవ్ (64) మృతి చెందాడు. జైపూర్ మండలం రసూలపల్లికి చెందిన ఐలయ్య పని నిమిత్తం హాజీపూర్‌కు వచ్చారు. హాజీ పూర్ నుంచి మంచిర్యాలకు వెళుతుండగా రాళ్లవాగు బ్రిడ్జి ఇసుక రీచ్ నుంచి మంచిర్యాల వైపు వెళ్తున్న ట్రాక్టర్ ఐలయ్య బైక్‌ను వెనుక నుంచి ఢీకొట్టింది. దీంతో ఐలయ్య తలకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెం దాడు. డీసీపీ భాస్కర్, ఏసీపీ ప్రకాష్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు.



